# HANNA KRUPA®

## Christian Devotional Monthly Magazine

సంపుటి : 13 సంచిక : 9/2013

ప్రభువగు యెహోవాయే నాకు బలము

క్రమ సంఖ్య : 153

## విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | చీఫ్ ఎడిటర్ | 3 |
| ఉదయగిరి | హన్నాకృప డెస్క్ | 4 |
| సాక్ష్యములు | ఎ.యం.జి. చిలకలూరిపేట | 6 |
| వాక్యంలోని వనితలు | శ్రీమతి డి.మెర్సీ ఇశ్రాయేలు,నెల్లూరు | 8 |
| యోగ్యురాలు | శ్రీమతి డి. పరిశుద్ధం, ఒంగోలు | 10 |
| గిద్యోనీయులు | హన్నాకృప డెస్క్ | 12 |
| ఇంప్ - పిల్ల దెయ్యం | లియో టాల్‌స్టాయ్ | 13 |
| మార్చి నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్ ,ఏలూరు | 15 |
| విశ్వాసమే... | కొడవటికంటి | 16 |
| మతమార్పిడివాస్తవమా? | గుండాబత్తిని, విశాఖ | 20 |
| నా ఏడ్పును- ఆనంద... | యస్.తాయప్పన్ | 22 |
| బాప్టిస్ట్ మిషన్ జూబిలి | హన్నాకృప డెస్క్ | 25 |
| యేసు ప్రేమను..... | బ్రదర్.కె.రత్నకుమార్,ఒలీవ మినిస్ట్రీస్ | 26 |
| యేసుకథ | కొడవటికంటి | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

9866716506


**సంవత్సర కానుక : రూ. 200/**


ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**

బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అకౌంట్ హోల్డర్ : కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు

సెల్ : 9866 716 506



Editor :

**Rev. Nathaniel R.Kodavatikanti** B.Th.,M.A.,M.Phil

Gen Secretary,UCLI.Ongole

Hon. Editor :

**Rev. K. Vijaya Chandra**

Hannakrupa Memorial Church, Bangalore

Hon. Advisor :

**Sri. Yadavalli Prasada Rao**

Pay & Accounts Officer, Hyderabad

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Spdt, Sri Rajareddy Hospital, Pulivendula

**Sri. M.Shalem Vikranth Vardhan**

Director, Good News Messengers, Guntur

**Dr. Pikkili Hussenaiah**

Sri Parvathi Nursing Home, Besthavaripeta

**Smt. Mahasamudram (Katta) Nageswari Bhaskar, M.Sc., H.Sc.,Hyd.**

**Smt. K. Victoria Rukmini,** B.A.,B.Sc,B.Ed.

Rtd.H.M.,Markapuram

**Dr. Z.C. Devadanam,** Former Treasurer

National Council of Churches in India, Kurnool

**Office Incharge : K. Vani Jessi**

# జీవనమంతయు...



పరిశుద్ధ గ్రంథములో మొట్టమొదట అబ్రాహాము గుర్తుకు వస్తాడు. అబ్రాహాము అనగానే మన మనస్సులో ఒక ప్రార్థనాపరుడుగాను – లేక చేతిలో జపమాల త్రిప్పుతూ ఇరవై నాలుగు గంటలు గమ్మున కూర్చుని ఉన్నవానిలా ఆలోచిస్తాము.

అబ్రాహాము ఒక గొప్పరాజు. ఎన్నో భాధ్యతలు, ఊపిరాడని సమస్యలు ఇరవై నాల్గు గంటలు ప్రాణభయము. ఎందుకంటే అతను తన వారందరికి దూరంలో నివశిస్తున్నాడు.

అతని వద్ద ఇంట పుట్టి అలవరచబడిన 318 మందితో యుద్ధానికి పోయాడు. వీరు సైనికులు కాదు సైనికులు వేలకొలది ఉన్నారు. మూడు వందల పద్దెనిమిది మంది. సైన్యాధ్యక్షులు అప్పటికి అయిదుగురు రాజులను జయించిన నలుగురు రాజుల మీదకు – అబ్రాహామే సర్వసైన్యాధ్యక్షునిగా యుద్ధమునకు వెళ్ళి స్వయముగా యుద్ధము చేసి శత్రువులను ఓడించాడు.

అందుకనే హెబ్రీ పత్రిక ఏడవ వచనములో – రాజులను సంహారము చేసి తిరిగివచ్చుచున్న అబ్రాహాము అని చెప్పి – అబ్రాహాము యొక్క యుద్ధ సాహసమును గురించి చెప్పబడింది. అతనికి ఉపపత్నులు ఉన్నారు. వారిలో నుండి కెతూరాను మాత్రం ఎన్నుకొని శారా మరణాంతరము భార్యగా స్వీకరించాడు.

శారాని ఐగుప్తురాజైన ఫరో తీసుకొని వెళ్ళినపుడు ఫరోతో యుద్ధం చేసే సైన్యము శక్తి ఉన్నవాడు. అబ్రాహాము యుద్ధం చేసి ఓడించిన రాజులలో ఒకడైన ఏలాము రాజైన కెదోర్లా యెమెరు నాటి నెపోలియన్ చక్రవర్తికి ఉండిన సైన్యము గలవాడని చెబుతున్నారు.

అటువంటి అబ్రాహాము దేవుని నమ్మాడు. ముసలితనం వయస్సులో పిల్లలనిచ్చే శక్తి దేవునికి కలదని మాత్రమే నమ్మాడా? లేక తన జీవితములో అన్ని సమస్యలకు జవాబు దేవుడే అని నమ్మాడా? దశమభాగము దేవునికిస్తే అది కోట్ల విలువలో దేవునిపేరిట దేవుని బిడ్డలకు ఇస్తే తను దేవుని వాక్కును నెరవేరుస్తున్నానని దేవుని నమ్మాడు. బైబిలు చదివి, సువార్త కూడికలలో వాక్యం విని దేవుని దశమభాగము దేవునికి ఇవ్వాలని నిశ్చయించు కోలేదు. కాని దేవునితో సహవాసము దేవుడే నేడు తన బిడ్డలందరికీ వాక్యోపదేశం చేస్తున్నట్లుగానే అబ్రాహాము దేవుని కట్టడ అయిన దశమభాగమును దేవుని యాజకుడైన మెల్కీసెదకుకు ఇచ్చాడు.

తన మనుమడైన యాకోబును తన గుడారము లోనే ఆదికాండము 25 నుండి 27 వాక్యభాగము ప్రకారము దేవుని భయములో పెంచాడు. కనుక బైబిలు గ్రంథములో దేవునిక దశమభాగము ఇచ్చి ఆశీర్వదింపబడినవాడు యాకోబు.

తన దగ్గర చేతికర్ర తప్పితే ఏమిలేదు. కాని దేవుడు ఇస్తే దశమభాగము సమర్పించుకుంటానని మొక్కుతున్నాడు. కనుక యాకోబు తన అన్న ఏశావుకు పంపించిన బహుమానము ఇప్పటి లెక్కలో రెండున్నర కోట్ల రూపాయలు.

దేవునిని విశ్వసించటము అంటే చిన్నపిల్లలు తల్లిదండ్రులను తమ చిన్నతనములో ఎలా విశ్వసిస్తారో అలా! మలాకి గ్రంథము మూడవ అధ్యాయము ఏడవ వచనమును నమ్మకుండా విశ్వసించకుండా అంటే లెక్క ప్రకారం మన ఆదాయములో పదవ భాగాన్ని ఆచరించక పోవడం ఆయన యందు మనకు విశ్వాసం లేదని చెప్పటమే. ఒకవేళ మన లెక్కలో తప్పు వస్తుందేమో అనుకుంటే మన దశమభాగాన్ని మనం అనుకన్న దానికంటే ఓ వంద ఇస్తే ఏమి? ఎక్కువ ఆశీర్వాదము పొందబోవుచున్నాము కదా!

దశమభాగమును కృతజ్ఞతార్పణలను దేవునివి. మనలను సంతోషపరిచే ఓ కార్యక్రమముగా మనం ముందు గుర్తించాలి.

**దేవుడు మానవుల కొరకు చేసిన శాసనములు కట్టడలు అన్నీ మానవులను ప్రేమించి వారి మేలు కొరకు చేసినవే కాని ఆయన కొరకు కాదు.**

# ఉదయగిరి

1851లో ఉదయగిరి గ్రామ జనాభా మూడు వేలమంది మాత్రమే. నెల్లూరుకు పడమరగా తొంభై కిలోమీటర్ల మంచి రహదారి కలిగి ఉండేది. ఒకే ఒక్క కొండ చేరువలో కట్టబడింది. దాదాపు మూడువేల డెబ్భై తొమ్మిది అడుగుల సముద్రమట్టానికి ఎత్తులో ఉన్నది. కొండ శిఖరము మీద నుండి చూస్తే అద్భుతమైన అందమైన దృశ్యము కనబడుతుంది. పైనుండి తూర్పు తట్టుగా చూస్తే వంద కిలోమీటర్ల దూరములో ఉన్న బంగాళాఖాతము (సముద్రము) ప్రశాంతమైన వాతావరణములో కనివిస్తుంది. పైనుండి చూస్తే సూర్యోదయము సూర్యాస్తమయము కూడా అద్భుతముగా తిలకించ వచ్చును. అందువలననే దీనిని సూర్యోదయకొండ అని పిలిచారు.

పురాతన కాలములో అంటే శ్రీ కృష్ణదేవరాయల కాలములో గొప్ప కోట కట్టబడింది. ఆ కొండ నుండి క్రింధికి మూడు చోట్ల యుద్ధ భూమి సిద్ధపరచబడింది. చుట్టూ పదిహేను బురుజుల మీద ఫిరంగులు పెట్టబడినవి. 1840లో ఓ చిన్న రాజు పరిపాలించాడు. కాని అతని పనివారి కుట్రవలన కోట కొంతవరకు పాడైపోయింది.

1835లో తెలుగువారి మధ్య సేవచేసే ఉద్దేశము తో కలకత్తా వచ్చి - తరువాత విశాఖ, చెన్నైలలో సేవచేసి నెల్లూరును కేంద్రంగా సేవ ప్రారంభించిన రెవ.యస్.యస్. డే దొర తన పర్యటనలలో చిక్కని అడవి ప్రాంతమైన ఈ ఊరికి వచ్చి దీనిని ఒక మిషన్ స్టేషన్‌గా ఎంచుకొని దీనికి ఒక మిషనరీని పంపించమని దేవుని ప్రార్ధించాడు. ఆ ప్రార్ధనకు జవాబు మనకు ఆలస్యం అనిపించినప్పటికి దేవుని చిత్తములో ఆ మిషనరి అప్పుడు అమెరికాలో పుట్టి ప్రభువును రక్షకునిగా అంగీకరించి సేవకు సమర్పించుకొని ఉదయగిరి వచ్చాడు. ఆయన పేరు రెవ.జె.యఫ్.బర్డన్.

బర్డన్ అసలు ఒంగోలులో పనిచేయడానికి ఇక్కడకు పంపించబడినప్పటికి రెండు సంవత్సరాలుగా అమెరికాలో ఉన్న నెల్లూరు మిషనెరి రెవ.డౌనీ గారు ఇండియా వచ్చేటంత వరకు నెల్లూరులో ఉన్నాడు. 1884 డౌనిగారు ఇండియా తిరిగివచ్చిన తర్వాత బర్డన్ గారు ఉదయగిరికి వచ్చారు. ఆయన వచ్చిన తర్వాత మొదటిపని మిషనెరి నివశించే ఇల్లు కట్టటం. ఇల్లు కట్టగల పనివారు దొరకలేదు. వస్తు సామాగ్రి కూడా దొరకనందువనల చాలా ఆలస్యం అయింది. ఎట్లాగయితే నేమి 1886 నాటికి ఒక రమ్యమైన బంగళా కట్టాడు.

ఇప్పుడు నడుస్తున్న వివిధ గ్రామాలు పల్లెలలో ఉన్న మిషన్ స్థలాలకు ఉదయగిరికి అసలు పోలిక పొంతన లేదు. ఏమంటే ఉదయగిరి పూర్తిగా అడవి మధ్యన ఉన్న చిన్న గ్రామము. అసలు క్రైస్తవుడే అక్కడలేదు. కొందరయినా క్రైస్తవులు ఉన్న గ్రామంలో పని మొదలుపెట్టి వనరులు ఉపయోగించి పెంచవచ్చును. కాని ఈ మొరటు రాతి నేలలో పని ఎలా సాగాలి? అప్పుడప్పుడు రామాయపట్నం నుండి ఒంగోలు నుండి మిషనెరీలు వచ్చిపోతున్నారు. ఎక్కడో ఎప్పుడో ఒక వ్యక్తి బాప్తీస్మమునకు సిద్ధపడేవాడు.

అయితే అక్కడ ఉన్న మిషనెరీకి ఒక సవాలు. దేవునికి అసాధ్యమైనది ఏదీలేదు కదా! అపో.పౌలు చెప్పినట్లు క్రీస్తు ఎక్కడైతే ప్రకటించబడడో మరొకరు వేసిన పునాది మీద సంఘము కట్టకుండా సంఘము ఏర్పాటుచేయడానికి దేవుడిచ్చిన ధన్యత అని సేవ ప్రారంభించాడు.

ఒకానొక సంధర్భములో బర్డన్ ఇలా అన్నారు. ప్రస్తుతము మేము అన్యజనాంగమనే కఠిక చీకటి మధ్యలో ఉన్నాము. తెలుగు వారి మధ్య ఇంతకుముందు ఎవరు ఇక్కడ సువార్త ప్రకటించలేదు. ప్రజలలో పాపము అంటే అవగాహన లేదు.

రక్షించబడవలెనన్న తలంపు లేదు. మరణము

విషయం కాని, నిత్యజీవము విషయం కాని భవిష్యత్తు విషయంలోకాని ఎటువంటి తలంపులు లేని జనాంగము.

సువార్త ప్రకటించబడినంత సేపు వారి ఆలోచనలు ఇప్పుడు మాకు కావలసిన వస్తు వాహనాలు ఏమి ఇస్తారు? అనేమాట మాత్రమే. ఇచ్చే పనైతే మీ మతము కావాలి. లేదంటే మాకు ఏ మతము అవసరము లేదు అనే భావం చూపేవారు మిషనెరీలు. ప్రభునిబిడ్డలు ఈ సేవకై చేస్తున్న వారి ప్రార్థనల మీద ఆధారపడి ఉన్నారు.

బర్డన్‌గారు తన సమయములో ఎక్కువభాగము తిరిగి చూడడానికి 1886 సంవత్సరమంతా గడిపారు. సంవత్సరములో జనవరి మొదటి తారీకున సువార్త ప్రకటించడానికి గ్రామాలకు బయలుదేరాడు. ఇంతకు ముందు ఏ గ్రామములో కూడా యేసు పేరు వినపడలేదు. తన రెండవ టూరు - నెల్లూరు సేవా పరిధిలోనిది.

11 జూలై 1886న పదిమంది రక్షించబడిన వారితో సంఘము ప్రారంభించారు. ఆ సంవత్సరము రామాయపట్నం సేవాపరిధిలోని కొంతభాగము క్లౌ దొర బర్డన్ గారికి అప్పజెప్పాడు. అందువలన సహాయ సభ్యులు కొందరు సంఘములో చేర్చబడ్డారు. అయితే అలా సహాయకులుగా వచ్చిన వారు ఒంగోలుకు దూరముగా నివశించుట చేత చాలా శ్రమలు కష్టాలు ఎదుర్కొనవలసి వచ్చింది. అయినా క్రమశిక్షణతో పనిచేస్తూ సాగిపోయారు.

మరు సంవత్సరం టూరు బాగానే సాగింది. సంఘసభ్యుల సంఖ్య పదినుండి మూడు వందలకు పెరిగింది. బర్డన్‌గారి భార్య ఓ చిన్న హాస్టల్‌ను నడిపించ సాగింది. స్త్రీలకు బైబిలు క్లాసులు ప్రారంభించారు. తొమ్మిది ఎలిమెంటరీ పాఠశాలలు ప్రారంభించారు.

1889లో పనితో మిషనెరీలకు చాలా ప్రోత్సాహ కరంగా ఉండినది. సంఘము ఆత్మీయముగా సాగింది. కాని కొన్ని మరణాలు సంభవించినవి. అవన్ని మిషనెరీలు నడిపించేవారు. కాని ఓ మిషనెరి చిన్న పాప చనిపోయి నప్పుడు ఆ అడవిలో భూస్థాపిత కార్యక్రమమును మిషనెరీ అయిన ఆ బిడ్డ తండ్రి నడుపవలసివచ్చినది.

జరిగిన సంవత్సరాలన్ని చర్చి కట్టుటకు అమెరికా లోని బోర్డు వారికి ఎన్నో విజ్ఞప్తులు చేసిన ధనము లేనందున పంపలేకపోయారు. అటువంటి సమయములో నెల్లూరు చర్చివారు యాభై రూపాయలు పంపించారు. (నాడు ఒక రూపాయి అంటే నేడు వెయ్యి రూపాయిల కంటె ఎక్కువ) కొందరు మిషనెరీలు కొంత సహాయం చేశారు. స్థానిక క్రైస్తవులు వారి శక్తి కొలది సహాయపడ్డారు. కెనడా దేశములోని బర్డిన్ స్నేహితులు కొన్ని వందలడాలర్లు సహాయము పంపించారు. ఇప్పటికి చక్కని చిన్నదైన చర్చి తయారైనది. 1891 ఏప్రిల్ 12న ప్రతిష్ట జరిగినది. మొత్తం 2000 రూపాయలతో ముగిసింది. కాని బర్డిన్ గొప్ప 'మాస్టర్ బిల్డర్" అని ప్రశంసించబడ్డాడు.

ఆ విధముగా తొమ్మిది సంవత్సరముల కష్టతర కార్యక్రమములు భరించిన బర్డన్ దంపతులు ప్రజల హృదయములను చూరగొన్నారు. అమెరికాలో బోర్డువారు వారికి విశ్రాంతికి అమెరికా రమ్మని పిలచినప్పుడు అయిష్టంగానే అమెరికా బయలుదేరారు. నిజానికి అప్పటికే వారి ఆరోగ్యం బాగా క్షీణించింది.

వారు ఏప్రిల్ 13న ఉదయగిరిని వదిలి 16న బొంబాయిలో ఇంగ్లండు వెళ్ళే స్టీమర్ (ఓడ) ఎక్కారు. అక్కడనుండి అమెరికా వెళ్ళారు.

శెలవులకు అమెరికా వెళ్ళిన రెవ.డబ్ల్యు ఆర్.కూన్‌లే విశ్రాంతి ముగించుకొని నెల్లూరు వచ్చినపుడు ఆయనకు ఉదయగిరి సేవ అప్పగించబడింది.

**ప్రసంగములు పత్రికలో ప్రచురణ కొరకు పంపవద్దు**

# సాక్ష్యములు

## సువార్తికుల సాక్ష్యములు :

**ఎన్. జగన్మోహనరావు :**

నా పేరు నాదెళ్ళ జగన్మోహనరావు. వయస్సు 49 సంవత్సరములు. బి.ఎస్.సి. వరకు చదువుకున్నాను. నేను మధ్య తరగతి హిందూ కుటుంబంలో జన్మించితిని. మాది కమ్మకులము. మేము వెంకటేశ్వర స్వామిని పూజించి ఆచారములు నిష్టలు అనుసరించేవారము. మా తాతలు తిరుపతి వెళ్ళి మ్రొక్కుబడులు చెల్లించేవారు. నేను కూడా హిందూ ఆచారములు ఆచరించేవాడిని. క్రైస్తవులను విమర్శించేవాడిని. బైబిలు అంటే తెల్లవాళ్ళు వ్రాసిన గ్రంధము అని వాదించేవాడిని. అందరి దేవుళ్ళలాగానే యేసుక్రీస్తు కూడా ఒక దేవుడు అని అనుకొనేవాడిని.

1977 సంవత్సరము మే 17న నేను ఎ.ఎం.జి. సంస్థలో పనిచేయుచున్న బైబిల్ ఉమెన్ రావి చిట్టెమ్మ గారి మేనకోడలిని హిందూ వివాహము చేసుకుంటిని. నేను నాగార్జునాసాగర్ కాల్వపై ఉద్యోగం చేసేవాడిని. నా భార్య సువా॥ జాన్ దేవిడ్ అయ్యగారి ద్వారా రక్షణపొంది నా మారుమనస్సు కొరకు ప్రార్ధించేది. కాని నేను ఆమె మాటను పెడచెవిన పెడుతూ ఉండేవాడిని. నేను ఆమెను హేళన చేసేవాడిని. ఒకరోజు రాత్రి నా భార్య రేడియోలో వాక్యం వింటుండగా నేను కూడా మామూలుగా వింటూ ఉన్నాను. అప్పుడు ఒక దైవజనుడు 1తిమోతి 1:14,15 చెప్పుచూ ఉండగా నేను పాపిని అని గ్రహించాను. నా పాపాల నిమిత్తమై యేసుక్రీస్తు ప్రభువు ఈ భూలోకానికి వచ్చి మరణించాడని విశ్వసించాను. వెంటనే నేను మోకరించి ప్రార్ధించి యేసుక్రీస్తు ప్రభువుని నా స్వంత రక్షకునిగా అంగీకరించాను. ఆ సమయములో నేనెంతో సంతోషించాను. యేసుక్రీస్తు నా హృదయములోనికి ఆహ్వానించుట ద్వారా నేను శాంతి, సమాధానం పొందాను. నేను మార్పు చెందాను. 1981వ సం॥ములో ఒక పాస్టరు గారి ద్వారా బాప్తీస్మము తీసుకున్నాను.

మేము సువా॥జాన్‌దేవిడ్ అయ్యగారు నిర్వహించే సువార్త కూటములకు వచ్చేవారము. అక్కడ మేము ఆత్మీయముగా బలపరచబడేవారము. నేను బలపరచబడి ఇతరులకు సువార్త చెప్పెడివాడను.

1985వ సం॥ములో దేవుడు నన్ను యెషయా 41:10 వ వచనం ద్వారా తన సేవకు పిలిచెను. రెండు సం॥ములు నేను సేవ నిమిత్తము ప్రార్ధించాను. తరువాత నేను చేసే కాంట్రాక్టు పనులు అన్నియూ మానివేసుకొని దేవుని సేవకు సంపూర్ణముగా సమర్పించుకున్నాను. 1990వ సం॥ములో సువా॥ జాన్‌దేవిడ్ గారు నన్ను పులిపాడు తండాలో సేవచేయుటకు నిర్ణయించారు. నేను ఈ గ్రామములో సేవచేయుటకు వెళ్ళినపుడు సంఘంలో ఏడుగురు మాత్రమే ఉన్నారు. ఇప్పుడు దేవుని దయవలన సంఘము అభివృద్ధి పొంది 124 మంది అయ్యారు.

వారములో మా సంఘములో స్త్రీల కూడికలు, వాక్య కూడికలు, గృహ కూడికలు జరుగుతూ ఉంటాయి. నేను చుట్టుప్రక్కల ఉన్న అయిదు గ్రామాలలో సువార్త సేవ చేస్తూ ఉంటాను. మా కుటుంబం కొరకు, సేవా పరిచర్య కొరకు ప్రార్ధించండి.

ప్రభువు సేవలో
ఎస్. జగన్మోహనరావు
పులిపాడు తండా, దరిశి (పోస్టు)
ప్రకాశం జిల్లా

**టి. ధర్మదాసు :**

నా పేరు తాతపూడి ధర్మదాసు. మేము మాదిగ కులానికి చెందిన హిందువులము. మాది కోరుకొండ మండలంలోని కోటికేసవరం అనే గ్రామము. మేము హిందూ మతానికి చెందిన వారమయినందున, డాన్సులు, డ్రామాలు, పాటలతో మా ఇలవేల్పుగా కోరుకొండస్వామిని పూజించెడి వారము. నేను మోర్తా చంద్ర కాంతమ్మ అనే యువతిని

పెళ్ళి చేసుకున్నాను. మాకు ఐదుగురు పిల్లలు. అప్పుడప్పుడు లూథరన్ మిషన్‌కు సంబంధించిన వ్యక్తులు కొంతమంది సువార్త ప్రచారానికై మా గ్రామానికి వస్తూ ఉండేవారు. మేము వాళ్ళకి ఎన్నో అడ్డంకులు కలిగించేవారము. కాని నా భార్య వారి మాటలు వింటూ ఉండేది. వినటమే కాకుండా యేసుక్రీస్తు పట్ల నమ్మకం కూడా ఏర్పరచుకుంది.

1956 వ సం॥లో నేను అనారోగ్యం పాలయ్యాను. ఆ సమయంలో నేను చనిపోతానని తలంచి మా కుటుంబీకులు నన్ను బయటకు పంపించి వేశారు. ఒకనెల రోజుల్లో నా ఆరోగ్యం పూర్తిగా క్షీణించి నేను చావుకి దగ్గరయ్యాను. నా బంధువులందరూ నేను చనిపోయాననే అనుకున్నారు. నా ఆరోగ్యం కోసం నేను తాయత్తులు కట్టుకున్నాను. వాటి చారలు ఇప్పటికీ నా శరీరం మీద ఉన్నాయి. ఆ రోజుల్లో తరిమల పాలెం అనే గ్రామం నుండి పౌలు పాస్టరుగారు వచ్చి నా కొరకు ప్రార్థించారు. ఆయన నాకు సువార్తకు కూడా చెప్పారు. ఆయన క్రీస్తు గురించి, ఆయన కృపామయ స్వస్థతల గురించి, మన పాపాల కొరకు ఆయన సిలువ మరణం, పునరుత్థానాల గురించి నాకు చెప్పారు. కొన్ని రోజుల తర్వాత నేను క్రీస్తును అంగీకరించి రక్షించబడ్డాను. అదే సమయంలో ఆశ్చర్యకరంగా నా వ్యాధి కూడా నయమైంది. మా ప్రార్థనలు ఫలించాయని నా భార్య అన్నది.

తరువాత కొంతకాలానికి దేవుడు నన్ను తన సేవకు పిలిచాడు. నేను సువార్తికుడనయ్యాను. అనేక ఆత్మలు రక్షించబడ్డాయి. నా పిల్లలు గ్రాడ్యుయేట్లై ఉద్యోగాలు సంపాదించినా నన్ను మాదిరిగా అనుగ్రహించినందుకు నేను దేవుని స్తుతిస్తున్నాను. ప్రభువును అంగీకరించారు. దేవునికి మహిమ కలుగునుగాక. నశించిపోతున్న ఆత్మల్ని వెదుకుతూ నేను అడవిలో ఉన్న ఒక కుగ్రామానికి వెళ్ళాను. అక్కడ క్రీస్తును అంగీకరించని వారితో నాకు అనేక సమస్యలు వచ్చాయి. జంతువుల భయం ఎక్కువగా ఉండేది. నా కుటుంబం ఆకలితో అలమటించిపోయినా దేవుని కొరకే తీర్మానించుకున్నాను. ఏడు సంవత్సరాల శ్రమ ఫలితంగా ఈ రోజున నేను అక్కడ ఒక సంఘం కట్టగలిగాను. అందులో 120మంది విశ్వాసులున్నారు. భద్రాచలం, కోనవరం వంటి పరిసర గ్రామాల్లో సువార్తను ప్రకటిస్తూ నేను దేవుని సేవలో కొనసాగుతున్నాను. నా పరిచర్య కొరకు మీరు ప్రార్థించాలని కోరుతున్నాను.

**ఎస్. రగూయేలు :** ప్రభువైన యేసుక్రీస్తు నందు వందనములు. నా పేరు సబ్బిత రమేష్‌బాబు (రఘయేల్). నేను పుట్టుకతోనే విగ్రహారాధికుడను. నా తల్లిదండ్రులు హిందూ కులమునకు చెందినవారు. మాది తూ॥గోదావరి జిల్లా కాకినాడ, జగన్నాధపురం, వలందపేట.

నేను పెయింటింగ్ వృత్తిలో జీవిస్తూ ఉండేవాడ్ని. నేను త్రాగుబోతుని, సిగిరెట్లు, మొదలగు అలవాట్లకు అలవాటు పడినవాడ్ని. నాకు వివాహము జరిగినది. మాకు బాబు పుట్టి చనిపోయాడు. ఇలా నా బ్రతుకు కొనసాగుతున్న సమయంలో నా జీవితములో శాంతి, సమాధానము లేకుండా జీవించేవాడ్ని. నా భార్య మా ఇంటి దగ్గరనున్న క్రీస్తుదేవాలయమునకు వెళ్ళేది. అక్కడ నా భార్య దేవుని వాక్యం వినేది. అలాగే నా కొరకు ప్రార్థన చేసేది.

ఒక దినమున నేను ఇంటిలోనున్నప్పుడు ప్రక్కనే ఉన్న దేవుని మందిరములో నుండి వాక్యం నాకు వినపడింది. ఆ వాక్యం సామెతలు 23:31 వచనాలు వినినపుడు దేవుడు నాతో మాట్లాడుతున్నట్లు అనిపించింది. తరువాత యేసుప్రభువు నిజదేవుడని, ఆయనే మనుష్యుల కొరకు సిలువ మీద రక్తము కార్చి మనుష్యుల పాపములు క్షమించుటకు ఆయన తన రక్తమును కార్చెనని విన్నాను. నేను అప్పటినుండి దేవుని మీద విశ్వాసము ఉంచి, మా ప్రక్కన గుడికి వెళ్ళి, ప్రభువు గూర్చి తెలుసుకొని 1995 సం॥ జనవరి నెలలో దైవజనులు బొచ్చు భాస్కరరావు గారి ద్వారా బాప్తీస్మము పొందియున్నాను. నేను కూడా ప్రభువు కొరకు ప్రకటిస్తూ, ఇపుడు జగన్నాధపురం, జూరాపేట, గాజులపేట, కాకినాడలో నమ్మకముగా ప్రభుసువార్త ప్రకటిస్తున్నాను. మా కొరకు, మా కుటుంబము కొరకు ప్రార్థించండి. నా పేరు ప్రభువులో రగూయేలుగా మార్చబడింది.

# వాక్యంలోని వనితలు



- శ్రీమతి దానం మెర్సీ ఇశ్రాయేలు

**ఎస్తేరు :-** వాక్యంలో వనితల పేరున ఉండే గ్రంథాలు రెండు. ఒకటి రూతు గ్రంథం, రెండు ఎస్తేరు గ్రంథం. రూతు అన్యురాలై యూదుని వివాహం చేసుకుంది. ఎస్తేరు యూదురాలై అన్యుని వివాహం చేసుకొంది.

రూతు మన రక్షకుడైన యేసుక్రీస్తు వంశాంకురానికి జన్మనిచ్చింది. ఎస్తేరు మన రక్షకుని యూదాజాతినే నిలబెట్టింది. ఎస్తేరు పారశీక రాజైన అహష్వేరోషుకు భార్య కావడం ఒక విచిత్రమైన విషయం! ఎందుకంటే ఆమె ఒక అనాథ! యూదురాలు! ఆమెకు తల్లిదండ్రులు లేనందున తన పెదనాన్న కొడుకు మొర్దెకై ఆమెను పెంచుకున్నాడు. కన్న కూతురు కంటె ఎక్కువగా ఆమెను ప్రేమించాడు. ఎస్తేరు అతని మాటకు ఎపుడూ లోబడుతూ ఉండేది.

రాజైన అహష్వేరోషు తన రాజ్య ఐశ్వర్య ప్రభావాలు మహత్యాతిశయ ఘనతలు చూపించడానికి పరాక్రమ శాలురైన ఘనులను, సంస్థానాధిపతులను పిలిచి గొప్ప విందు చేయించాడు. అక్కడ ధవళ ధూమ్ర వర్ణాలు గల త్రాళ్ళు, చలువరాతి స్థంభాలు, వాటిమీద వుంచిన వెండి కమ్ములు, తెలుపు, ఊదారంగు కలిగిన తెరలు, ఎరుపు, పసుపు, తెలుపు, నలుపు అయిన చలువరాళ్ళు పరిచిన నేలమీద వెండి, బంగారుమయమైన జలతారు పరుపులు, ద్రాక్షరసం తాగడానికి బంగారు పాత్రలు...... వర్ణింపనలవికాని వైభవంతో ఉన్న అహష్వేరోషు మహారాజు ఎస్తేరుకు భర్తకావడం ఆశ్చర్యమే..!

రాణియైన 'వష్తి' రాజాజ్ఞకు లోబడనందున ఆమెను రాణిగా బహిష్కరించి వష్తికి బదులుగా ఒక యోగ్యురాలిని రాణిని చేయాలని నిర్ణయం జరిగింది. ఆ సందర్భంలోనే సౌందర్యవంతురాలైన కన్యలను అంతఃపురంలో సమకూర్చారు. అప్పుడే యూదుడైన మొర్దెకై పెంచుకొన్న "హదస్సా" అనే ఎస్తేరును కూడా ఆమె సౌందర్యాన్ని బట్టి రాజనగరికి తీసుకొని వచ్చారు. అందరిని స్త్రీల కాపరి "హేగే" కు అప్పగించారు. అందరిలో ఎస్తేరు వినయ విధేయతలు, మంచితనం హేగేను బాగా ఆకర్షించాయి. అందుకే ఆమె మీద అందరికంటే ఎక్కువ దయను చూపించాడు. ఆమె కొరకు పరిమళ వస్తువులు, సహాయానికి ఏడుగురు చెలికత్తెలను త్వరగా ఏర్పరచి అంతః పురంలో అతిశ్రేష్టమైన స్థలంలో ఆమెను ఉంచాడు. ఒక్కొక్కరికి పరిమళక్రియలు సంపూర్ణం అయినపుడు ఒక్కొక్కరినీ రాజు దగ్గరకు పంపిస్తారు. ఆ సమయంలో ఎవరికి ఏం ఆభరణాలు కావాలని కోరుతారో అవన్నీ వారికి అలంకరించి రాజు దగ్గరకు పంపిస్తారు. ఎస్తేరు తన సమయం వచ్చినపుడు 'హెగే' అలంకరించినవి తప్ప మరియే ఆభరణమూ కోరలేదు. తనకు వచ్చిన ఈ గొప్ప తరుణం కొరకు ఆమె అతిశయింపక వినయంతో ఆమెకు ఇచ్చిన దానితోనే సంతృప్తిపడింది.

కన్యలందరిలోనూ ఎస్తేరును చూచిన వారందరికి ఆమె మీద దయ పుట్టింది. స్త్రీలందరికంటే రాజు ఎస్తేరును ఎక్కువ ప్రేమించాడు. ఆమె అతని వలన దయాదాక్షిణ్యాలు పొందింది. అతడు రాజ్య కిరీటము ఆమె తలమీద ఉంచి ఆమెను వష్తికి బదులు రాణిగా నియమించాడు. (2:17)

ఎస్తేరు రాణిగా అయినప్పటికి మొర్దెకై పోషణ ముందున్నట్టుగానే ఇప్పుడును అతని మాటకు లోబడుతూ ఉంది. అతడు చెప్పినట్టే తన జాతినీ, వంశాన్నీ ఎవరికీ చెప్పలేదు. మొర్దెకై రాజు గుమ్మం దగ్గర ఉండే సేవకులలో ఒకడుగా ఉండిపోయాడు.

రాజాస్థానంలో అధిపతులందరిలో 'హామాను' అధికుడు, అతని స్థానం రాజాసనం దగ్గరే! రాజాజ్ఞానుసారం రాజ సేవకులందరు మోకాళ్ళూని హామానుకు నమస్కరించాలి. అందరూ అదేవిధంగా చేస్తున్నారు. కాని మొర్దెకై మాత్రం వంగకయు, నమస్కరింపకయు ఉండడం చూచి హామాను కోపంతో ఊగిపోయాడు. మొర్దెకై ప్రాణం మాత్రం తీయడం తనకు చాలా చిన్న విషయం అనుకున్నాడు. అందుకే యూదా జాతినే సంహరింపాలని కుట్రపన్నాడు. రాజుతో మాట్లాడి దాని కొరకు తేదీ

నిర్ణయించి, వ్రాత గాంఢ్ర చేత తాకీదులు కూడా వ్రాయించి రాజు ఉంగరంతో ముద్ర కూడా వేయించేశాడు.

విషయం మొర్దెకై వరకు వెళ్ళనే వెళ్ళింది. తన బట్టలు చింపుకొని, బూడిద పూసుకొని పట్టణం మధ్యలో పెద్ద శోకంతో రోధించి రాజు గుమ్మం దగ్గరకు వచ్చాడు. గోనెపట్ట కట్టుకొన్నవాడు రాజు గుమ్మంలో ప్రవేశింప కూడదు. అందుకే వెంటనే వేరే వస్త్రాలు పనికత్తెలతో అతనికి పంపింది ఎస్తేరు. మొర్దెకై వాటిని తీసుకోలేదు. కాని తాను ఎందుకు ఆ విధంగా గోనెపట్ట కట్టుకొని ప్రలాపిస్తున్నాడో వివరించి ఎస్తేరుకు విషయం చెప్పమన్నాడు. అంతేకాదు రాజు దగ్గరకు వెళ్ళి యుదాజాతి రక్షణకు వేడుకోవాలని కూడా సూచించాడు. అయితే పిలువ కుండా రాజు దగ్గరకు ఎవరైనా వెళ్తే వాళ్ళు సంహరించ బడతారనే కఠినమైన ఆజ్ఞ మొర్దెకైకి జ్ఞాపకం చేసింది ఎస్తేరు.

''రాజ నగరులో ఉన్నంత మాత్రం చేత యూదులందరిలో నీవు తప్పించుకొంటావని తలుస్తున్నావేమో! ఈ సమయంలో నీవేమీ మాట్లాడక మౌనంగా ఉంటే వేరే దిక్కునుండి యూదులకు సహాయం దొరుకుతుంది కాని నీవు నీ ఇంటి వారు నశిస్తారు. ఈ సమయం కొరకే నీవు రాజ్యానికి రాణిగా వచ్చావేమో ఆలోచించుకో! అని మొర్దెకై ఆమెను హెచ్చరించాడు.

ఈ మాటలు నిజంగానే ఎస్తేరును ఆలోచింప చేశాయి. ఎస్తేరు మొర్దెకై మాటకు ఎప్పుడూ ఎదురు చెప్పలేదు. రాజనగరికి వచ్చినా అతనికి లోబడుతూనే ఉంది. అయినా ఇది ప్రాణ సంకటమైన సమస్య. ప్రాణానికి తెగించి, మొర్దెకైకి లోబడి, యూదాజాతి ప్రాణరక్షణకై ధైర్యం చేసి రాజు దగ్గరకు వెళ్ళడానికే నిర్ణయించుకుంది.

యూదులందరిని అన్నపానములు చేయకుండా మూడు దినాలు సమజమందిరంలో కూడుకొని ఉపవాసము లుండాలని చెప్పింది. తాను తన పనికత్తెలు కూడా ఉపవాసం ఉంటామని చెప్పింది. న్యాయానికి వ్యతిరేకంగా ఉన్నా కూడా రాజు దగ్గరకు వెళ్తానంది. "నేను నశించిన నశించెదను" (4:16) అని తన నిశ్చయతను ప్రకటించింది.

ఈ మాటలు ఆమె ధృఢ నిశ్చయం మాత్రమే కాక ఆమె ధైర్యమూ తన జనులపై ఆమెకు గల ప్రేమాభిమానాలు, తనను పెంచి పోషించి రాజనగరివరకు నడిపించిన మొర్దెకై యెడల విధేయతా స్పష్టంగా కనిపిస్తున్నాయి.

"ఎస్తేరు చెప్పినట్టే యూదులందరు ఉపవాసం ఉండి సమాజ మందిరంలో చేరారు. తాను, తన పనికత్తెలు కూడా మూడు దినాలు ఉపవాసం ఉండిన తరువాత రాజు దగ్గరకు వెళ్ళడం న్యాయ వ్యతిరేకమైనా, రాజాభరణాలు ధరించుకొని రాజసన్నిధికి వెళ్ళిపోయింది. పిలువకుండానే వచ్చి ఆవరణములో నిలువబడిన ఎస్తేరు రాణిని చూడగానే రాజుకు ఆమెయందు దయపుట్టిందే గాని కోపం రాలేదు. తన చేతిలో ఉన్న బంగారు దండాన్ని ఆమె వైపు చాపాడు. ఆమె వచ్చి దాని కొన ముట్టింది. ప్రాణగండం గడిచి పోయినట్టే! "రాణివైన ఎస్తేరూ! నీకేం కావాలి? రాజ్యంలో సగం ఆస్తి అయినా నీకిస్తాను" అని కూడా రాజు అన్నాడు. ఎస్తేరు వెంటనే తన మనవి రాజు ముందు పెట్టలేదు గాని ముందుగా తాను సిద్ధం చేసే విందుకు రాజును, హామానును రావాలని కోరింది. రాజు వెంటనే అంగీక రించాడు. హామానును త్వరగా రావాలని కోరాడు కూడా!

విందు సమయంలో రాజు మళ్ళీ ఎస్తేరును అడిగాడు. 'రాణీ, నీ విజ్ఞాపన ఏమిటి? అది తప్పక నీకిస్తాను. రాజ్యంలో సగం అడిగినా ఇస్తాను' చెప్పమన్నాడు. కాని ఎస్తేరు ఈసారికూడా తొందరపడలేదు. హామానుతో కలిసి రేపటి విందుకు కూడా రావాలని కోరింది. రాజు ఒప్పుకున్నాడు. హామాను సంతోషానికి అంతేలేదు. రాజుతో కలిసి విందుకు తనను మాత్రమే పిలిచిందనే అతిశయం అధికమై మనోల్లాసము గలవాడై బయటకు వచ్చాడు. అక్కడ అందరూ అతనికి నమస్కరించారు. గాని మొర్దెకై వంగకయు నమస్కరింపకయు ఉండడం అతనికి చాలా కోపం తెప్పించింది. ఇంటికివెళ్ళి అతని భార్యతోను, స్నేహితుల తోను విషయం చెప్పినపుడు మొర్దెకైమీద పగ తీర్చుకోవ డానికి ఒక గొప్ప సలహా చెప్పారు. వారి సలహాతో మొర్దెకై కొరకు ఏబది మూరల ఉరికొయ్య ఒకటి సిద్ధం చేశాడు. మరునాడు రాజుతో కూడా రాణి దగ్గరకు విందుకు హాజరయ్యాడు. అతనికి తప్ప మరెవరికి రాజుతో కూడా

**తరువాయిభాగం 28వ పేజీలో**

# యోగ్యురాలు 7

(దైవజనురాలు - చెల్లి సంతోషమ్మ గారి సాక్ష్యము)

రచన : శ్రీమతి డి. పరిశుద్ధం, బి.యస్.సి, బి.ఇడి.

**9. పరలోకపు పిలుపు :**

ప్రతి సంవత్సరం చివరలో ఉపవాసముండి ప్రార్థించి నూతన సంవత్సరమునకు వాగ్దానములు అడుగుచుండిరి. రాబోవు సంవత్సరపు సేవగూర్చి, రాబోవు శోధనలు అన్నియు అమ్మగార్కి, తెలియపర్చబడుచూ యుండేది. ముందే అన్ని విషయాలను గూర్చి చెబుతూ ఉండేది. 1965 డిసెంబరు 31న ప్రభువు దగ్గర భారముతో ప్రార్థించుచుండగా దేవుడు సంతోషమ్మా! 1966వ సంవత్సరం సిద్ధపడు, 1967 జనవరి 1వ తేదీ పరలోకమునకు రావాలి అని చెప్పెను. ఆ విషయం మోషేగారికి చెప్పగా భర్తగారు – ఉద్యోగం మానివేసి సంపూర్తి సేవలోనికి వెళ్తావా అని అడిగెను. కాదండీ! నేను పరలోకానికి వెళ్ళుదును అని చెప్పెను. భర్తగారు అప్పుడు చాలా దుఃఖించిరి. ఐదుగురు ఆడపిల్లలు నేనేమి చేయగలను అనెను. అందుకు అమ్మ, దేవుడు చూచుకుంటాడు అని చెప్పెను. భర్తగారు అందుకు ఇట్లనెను. బైబిలులో హిజ్కియా ప్రార్థించగా మరలా ఆయుష్షు నిచ్చాడు గదా దేవుడు. నీవు కూడా ప్రార్థన చేసుకో అన్నాడట. అందుకు అమ్మ – అయ్యా! హిజ్కియా 15 సం॥లు బ్రతికి తర్వాత చనిపోయాడు కదా! అందువలన నేను అలా అడుగను. దేవుని చిత్తమునకు వ్యతిరేకముగా ప్రార్థించను అన్నది.

1966వ సంవత్సరమంతా ఎక్కువగా ప్రార్థనలో దేవుని సేవలో సమయం గడిపినది. ఆ సంవత్సరమంతా భర్తను ధైర్యపరచుచు, విశ్వాసము నేర్పుచూ ఉండేది. పెద్దమ్మాయి జయప్రదమ్మ వచ్చి – అమ్మా, ఏంటిది అని అడిగితే – జయా! నిన్ను నడిసముద్రంలో వదిలి వెళ్తున్నాను. మిగిలిన కాలం ఈ నావను నీవే నడపాలి అని చెప్పినది. అప్పుడు ఆ మాటలు జయప్రదమ్మకు అర్థం కాలేదు. ఇంటిలో పిల్లలందరు సెలవులకు వస్తే అందరిని పిలిచి మీ అవసరాలు దేవునికే చెప్పుకోండి. మీ జీవిత భారాలు దేవుని మీద వేయండి అని బోధించేది.

ఆ దినములలో తాను ఆత్మీయముగా సిద్ధపడుచు తన బిడ్డలందరి విషయమై వ్యక్తిగతముగా వాగ్దానములు పొంది, అవన్నీ భర్తగారికి తెలియజెప్పినది. నా పిల్లలందరి కొరకు ప్రార్థించాను. వారందరిని ఆస్తి కర్తలనుగా చేస్తానని దేవుడు చెప్పాడు అని పలికినది.

ఒకరోజు జయప్రదమ్మను పిలిచి ఇట్లన్నది – ఏనాడు కన్నీరు కార్చలేదు. జయా! ఈ పిల్లలందరు నీ వారిగా చూచుకో! మిమ్ములను దేవుని చేతిలో పెట్టి నేను వెళ్తున్నాను. ఏ మానవుని చేతిలో నేను మిమ్ము్ను పెట్టలేదు. ధైర్యం కలిగి పని జరిగించు, నేను నీకోసం ప్రార్థించాను అని అన్నది.

1966 డిసెంబర్ 31వ తేది అపస్మారక స్థితికి దిగినది. అందరు ఏడ్చుచుండిరి. జయప్రదమ్మగారికి కబురు చేరినందున వచ్చి, కొన్ని మందులిచ్చి, ఇంజక్షన్ వేయగా – నిద్రనుంచి మేల్కొన్న వ్యక్తివలె లేచి కూర్చొనిరి. 10 నిముషములు మాట్లాడి, అందరిని ఎందుకు ఏడుస్తున్నారు, ప్రభువు మీద నమ్మకం ఉంచండి, ఆయన నమ్మదగిన సహాయకుడు, అని చెప్పెను. అందరు విశ్వాసంతో ప్రార్థనలు చేయండి అని చెప్పెను. మోషేగారు నిరాశతో చూచుచుండగా ఎందుకయ్యా, అలా చింతపడతావు? జనవరి ఫస్ట్ గదా! నీవు వెళ్ళి ప్రసంగం చేయి అని అన్నది. మోషేగారు మందిరంలో ప్రసంగించుచుండిరి. ఇంతలో డాక్టరమ్మ గారు వచ్చి నాయనా! అమ్మ ప్రాణం పోవుచున్నది. అందరిచేత ప్రార్థన చేయించండి అని అన్నది. అందరు దుఃఖంతో ప్రార్థించుచుండిరి. 1967 జనవరి 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ప్రభువు సన్నిధికి చేరినది. ఆమె ముఖంలో చింతగాని, బాధగాని కనబడలేదు. పెండ్లి సమయంలో పెండ్లి కుమార్తె ఎంత సంతోషంగా పెండ్లికి వెళ్ళునో, అటులనే అమ్మ అంత సంతోషంగా ప్రభువు మహిమలో ప్రవేశించిరి.

సంతోషమ్మగారి మహిమ ప్రవేశము

సహవాసములో అందరకు తెలుపబడెను. దైవజనులైన డి. దేవ సహాయము గారు, యేసుదాసుగారు, జాన్ లూథరన్‌గారు భూస్థాపన కార్యక్రమము జరిగించిరి. అంత్యక్రియలకు అనేకులగు ప్రజానీకము వెల్లువ వలె వచ్చిరి. ఆ గ్రామము నందు ఎవ్వరి సమాధి కార్యక్రమము ఇంత గంభీరముగా జరుగలేదు. ఆమె బ్రతికియుండగా వచ్చిన జనసమూహము నకు సోదర సోదరీలు శ్రేష్ఠమైన భోజనం పెట్టి సంతోషముగా అందరికి అమ్మ పిల్లలు వీడ్కోలు చెప్పి పంపిరి.

దేవుని వాక్యమునందున్న కీర్తనలు 37:25లో నున్నట్లు "నీతిమంతులు విడవబడుటగాని, వారి సంతానం భిక్షమెత్తుకొనుట గాని నేను చూచియుండలేదు" అని యున్నట్లుగా – సంతోషమ్మ పిల్లలు ఎన్నడు విడువబడలేదు. బలహీనతలు ఎన్నియున్నను దేవుని సన్నిధి వారిని క్రమపరచుచున్నది. దేవుడు వారికి తోడై నడిపించుచున్నాడు. వారందరు "దినమెల్ల దయాళులై అప్పు ఇచ్చువారై యున్నారు. ఆ తల్లి ప్రార్థన ఈ బిడ్డల అభ్యున్నతికి గొప్ప పునాదులు వేసియున్నది. నీతిమంతురాలైన ఒక్క తల్లి ప్రార్థన ఆ కుటుంబపు సభ్యులను ఎంత దీవించెనో గ్రహించగలము.

### 10. సందేశం :

సంతోషమ్మగారి దినకృత్యములో ఉదయకాల కుటుంబ ప్రార్థన ముఖ్యమైనది. దానికి మందే అమ్మ ఎక్కువ ప్రార్థనలో గడిపి, ఆ రోజున ఆ కుటుంబము నకు, సంఘమునకు ఏ సమస్యలు రాబోవుచున్నవో ప్రార్థనలో కనిపెట్టి ఉదయమే చెప్పెడిది.

సామెతలు 31:15లో నున్నట్లుగ ఆమె చీకటితోనే లేచి ఇంటివారికి భోజనము సిద్ధపరచును. పిల్లలకు సంఘమునకు ఆత్మీయ భోజనం సిద్ధపరిచేది. ఉదయకాల ప్రార్థన సిద్ధపాటు మీదనే దినమంతా క్షేమంగా బ్రతుకుదుము అని చెప్పుచుండేది.

దేవుని దృష్టిలో కోపము కుష్టువంటిదనియు, అసూయ కొరుకు పుండు అనియు, ఇవి ఇంటిలోనికి రానిస్తే వారు పరలోకంలో చేరరు, దేవుడు వారిని రానీయడు అని చెప్పెడిది.

ఎవరైనా భార్యాభర్తలు తగవులాడుకుంటే, వారి కొరకు ముందుగా ప్రార్థన చేసేది. వారి ఆత్మలు నాశనానికి వెళ్ళకుండ చేయి ప్రభువా అని ప్రార్థించి, అప్పుడు పురుషుని పిలిచి ఎందుకు భార్యను కొట్టావు? చెయ్యి, కాలు విరిగితే నీవు కట్లు కట్టించవలెను గదా, అంత కోపమెందుకు? అని వాక్యం ద్వారా హెచ్చరించేది. భార్యను పిలచి భర్తకు లోబడమని బైబిలు చెప్పలేదా అని మృదువుగా మాట్లాడి వారిని ఐక్యపరచి పంపేది. భార్య భర్తను ఎన్నడు విడనాడకూడదు అని సందేశం చెబుతూ ఉండేది.

కొందరు పేదరికం వల్ల భోజనం లేక పండుకుంటే, ప్రార్థన ద్వారా ఆ విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి డబ్బులు పాస్టరుగారి దగ్గర అడిగి తెచ్చుకో అని చెప్పి పంపేది. వారు తింటుండగా సంతోషించేది. "పేదలకు దబ్బిచ్చువాడు యెహోవాకు అప్పిచ్చువాడు" అనే సందేశం మాటిమాటికి చెప్తూ ఉండేది.

పిల్లలు సమస్యలతో ఉన్నపుడు, వారిని దగ్గరకు తీసుకొని ఓదార్చి ప్రేమించి – మీ తండ్రి – దేవుడు! మీ అక్కరలు ఆయనకే చెప్పుకోండి. మీ ఒంటరి బ్రతుకులో దేవుడు మీకు తోడుంటాడు అనేది. మీరు దేవుని మాట వినక దేవుని నిబంధన మీరితే ఆయన మిమ్మును ఇబ్బంది కొలిమిలో పెట్టి శిక్షించి సన్మార్గమునకు తెచ్చునుగాని, మిమ్మును దేవుడు విడువడు అని చెప్పేది.

సంఘస్థులందరకు విశ్వాసులకు పలుమార్లు – సద్భక్తితో బ్రతుకనుద్దేశించు వారందరు శ్రమలు పొందుదురు అని సందేశమిచ్చేది. తరచుగా స్తోత్రము రాజా! అనేపాటలో "అరయనాలో నీదు రూపము సరిగ నేర్పడువరకు తరచు శ్రమల అనుభవంబున పొరల జేయుము యేసునాథుడా" అని పాడుచూ ఉండేది. శ్రమల అనుభవం ద్వారానే సరియైన భక్తి రాగలదు అని సందేశమిచ్చేది.

దేవునితో అంటుగట్టబడిన జీవితం జీవించండి. ఆయనే మీ అక్కరలన్నియు సరఫరా చేస్తాడు. ఆయన ఆనుకొనదగిన సహాయకుడు అని సందేశమిచ్చినది నిజమే గదా!

# గిద్యోనీయులు



**నడిపేవానిని పాస్టరుగా మార్చిన క్రొత్త నిబంధన గ్రంథము :**

నా పేరు భగవాన్ సహాయ్. నేను ఒక బీద హిందు కుటుంబములో జన్మించాను. మేము నలుగురు అన్నదమ్ములం. నేను అందరికంటే చిన్నవాడిని. ఆల్వార్ అనే గ్రామములో జీవించాము. మా కుటుంబము గడవటం కోసం మా తల్లిదండ్రులు బాగా కష్టించేవారు. నా చిన్నతనములో మా తండ్రి కాలధర్మం చెందాడు. అపుడు నా అన్నలు సైకిలు రిక్షా నడిపి కుటుంబాన్ని నడిపేవారు. నన్ను చిన్నతనములో బడికి పంపించారు. కాని నేను చాలాకాలం బడికి వెళ్ళలేదు. నాకు వయస్సు వచ్చి యవ్వనస్తుడనైనపుడు నేను కూడా సైకిలు రిక్షా నడపటం ప్రారంభించాను. నేను జూదమాడడానికి అలవాటు పడినందున ఎంత సంపాదించినా నా ఖర్చులకు సరిపోయేది కాదు. అందువలన అప్పుడప్పుడు దొంగతనాలు చేసేవాడిని. కొన్నిసార్లు దొంగతనము చేస్తుండగా పోలీసులకు చిక్కాను. నన్ను వారు కొట్టేవారు.

1996లో మా అన్నలలో ఒకడు పర్సులాగా ఉన్న ఎఱ్ఱ పుస్తకము ఇంటికి తీసుకొని వచ్చాడు. చాలాకాలము దానిని ఎవరు ముట్టుకోలేదు. కొన్ని వారాల తర్వాత ఒకరోజు నేను ఆ చిన్న పుస్తకాన్ని పట్టుకొని చూశాను. "నయా నియాన్" (క్రొత్తనిబంధన) అని దాని మీద వ్రాయబడి ఉన్నది. ఆ పుస్తకము ద్వారా ఏవైనా క్రొత్త చట్టాలు లేక క్రొత్త జీవిత విధానాలు తెలియబడవచ్చని నేను చదవటం మొదలుపెట్టాను. అందులో యేసు అనే వ్యక్తి రోగులను స్వస్థపరచినట్లు మరణించిన వారిని జీవింపచేసినట్లుగా చదివాను. అయితే ఇది క్రైస్తవుల పరిశుద్ధ గ్రంథమని నాకు తెలియకుండెను. దొంగతనము జూదము నా జీవితములో కొనసాగుచుండెను.

1997లో నన్ను ఒక దురాత్మ ఆవరించినది. అప్పుడే మా అమ్మ కూడా చాలా జబ్బుపడి చనిపోయింది. నేను ఇంటినుండి సమాజము నుండి వెళ్ళగొట్టబడ్డాను. కనుక నేను ఆత్మహత్యతో నా జీవితాన్ని ముగించాలనుకున్నాను. కనుక రైలు క్రింద పడాలనుకున్నాను. కండ్ల వెంబడి నీరు కారుచుండగా నాకు దగ్గరలో ఉన్న రైలు పట్టాల వైపుగా పరుగెడుతున్నాను. అలా పరుగెడుతూ దారిలో మంచి గుడ్డలు వేసుకొనిన ముగ్గురు నిలుచుండి కాలేజి పిల్లలకు పుస్తకాలు పత్రికలు పంచిపెట్టడం చూశాను. నేను ఆగి నడుస్తూ వెళ్ళి ఒక పుస్తకము నాకిమ్మని అడిగాను. వారు ఒక పుస్తకమును నాకిస్తూ దాని విషయం నాకు కొంత వివరించి చెప్పారు. ఆ గ్రంథాలు నాకెలా ఉపయోగపడ గలదో వివరించారు. అప్పుడు నేను యేసును గురించి ఇంకా ఎక్కువ తెలుసుకోవడానికి నేను హాజరయి నేర్చుకోవడానికి ఏదైనా 'సత్యసంగ్' ఉన్నదా అని అడిగాను.

ఆ ముగ్గురిలో ఒక సహోదరుడు బేతేలు ఫెలోషిప్ చర్చి - అల్వార్‌నకు ఆహ్వానించి తీసుకొనివెళ్ళారు. గిద్యోనీయుల క్రొత్తనిబంధన చదువుట ద్వారా నేను ఆశ్చర్య కరముగా దురాత్మ శక్తి నుండి విడుదల పొందాను. లేఖనములను గూర్చి ఇంకా లోతుగా తెలుసుకొనవలెనని నేను ఒక బైబిల్ కాలేజీలో చేరాను. 2000 సంవత్సరములో నేను పట్టభద్రుడనై దేవుని నమ్మకముగా సేవించుచున్నాను. గత నాలుగు సంవత్సరములలో "భరత్‌పూర్"లో సేవచేయుచూ నాలుగు సంఘాలు కట్టాను. అనేకులకు బాప్తీస్మములు ఇచ్చాను.

గిద్యోనీయులు పంచిన ఎఱ్ఱ అట్ట క్రొత్త నిబంధనను మా అన్న మా ఇంటికి తెచ్చినందున నేను చదవటము వలనను, చనిపోవుటకు నేను పరుగెట్టినపుడు గిద్యోనీయుల వాక్య పరిచర్య లోనికి నడిపించబడక యుండిన యెడల నేను నా జీవితమును క్రీస్తు లేకుండానే ముగించి ఉండేవాడిని.

# ఇంప్ - లేక - పిల్లదెయ్యం

- లియో టాల్‌స్టాయ్

ఓ బీదరైతు తన పొలమును దున్నటానికి ప్రొద్దు పొడవకముందే తయారయ్యాడు. ఆకలి అయినపుడు తినడానికి కొంచెం రొట్టె గుడ్డలో మూటకట్టాడు. రెండు దున్నలను అరకకు కట్టి పొలంవైపు బయలుదేరాడు. పొలం వచ్చిన తర్వాత తను వేసుకొనిన చొక్కా లో రొట్టె కట్టిన మూటను పెట్టి చొక్కాను గుండ్రంగా చుట్టి ఓ చెట్టు కొమ్మకు తగిలించి పొలం దున్నడం ప్రారంభించాడు. ఓ నాలుగు గంటలు పనిచేసిన తర్వాత దున్నలు అలసిపోయాయని తనకు కూడా ఆకలి అవుతున్నందున పని ఆపి పశువులకు నీరు పట్టించి వాటిని చేలగట్ల మీదకు పంపించి మేతకోసం వదిలాడు. తను తన వస్త్రము ఆహారము పెట్టిన చోటికి వచ్చి తన చొక్కాను తీసిచూశాడు. రొట్టెలు కట్టిన మూట కనిపించలేదు. చుట్టుప్రక్కలో అంతా వెదికాడు. కనిపించలేదు. తాను పొలం దున్నేటప్పుడు ఎవరూ ఇటు ప్రక్కకి రాలేదు అని నిర్ధారణగా అతనికి తెలుసు. అయితే రొట్టెలమూట మాయమైపోయింది. రైతు ఆశ్చర్యపోయాడు.

నిజానికి ఆ రొట్టెల మూటను ఓ పిల్లదెయ్యం తీసుకెళ్ళి చెట్టుక్రింద కూర్చుని రైతు వైపు చూస్తూ ఉన్నాడు. ఆ రైతు పెద్ద పెద్దగా అరుస్తూ రొట్టెలు దొంగిలించినది ఎవరు? అని బూతులు తిడతాడు అనుకున్నాడు.

కాని ఆ రైతు గట్టిగా నిట్టూర్చాడు. రొట్టెలే కదా పోయినవి, ఒకపూట భోజనం చెయ్యకపోతే నేను చచ్చిపోనులే అనుకున్నాడు.

పాపం ఎవరో ఈ రొట్టెలు తీసుకొనిపోయినవారు నా కంటే ఎక్కువ ఆకలిగొని ఉండవచ్చును. వారికయినా ఇది మేలు చేస్తుంది అనుకొని లేచి బావి వద్దకు వెళ్ళి కడుపునిండా నీళ్ళు త్రాగి వచ్చి చెట్టు నీడలో కొంచెంసేపు సేదదీరి లేచి దున్నలను అరకకు కట్టి దున్నటం మొదలు పెట్టాడు.

ఆ రైతు ఏవిధంగా కూడా పాపం చెయ్యకపోవడం వల్ల ఆ పిల్ల దెయ్యం తన యజమానియైన సాతానుతో ఈ సంగతి చెప్పటానికి బయలుదేరాడు. సాతాను దగ్గరికి వెళ్ళి తను ఏవిధంగా రొట్టెలు దాచినది చెప్పాడు. ఆ రైతు ఆకలితో వచ్చి, రొట్టెలు కనపడకపోతే ఎవరికయినా నా రొట్టెలు మేలుచేస్తున్నాయి అని సమాధానపడ్డాడు అని చెప్పింది.

ఈ మాటలు వినిన సాతాను అగ్గి మీద గుగ్గిలం అయ్యాడు. ఆ రైతుకు నువ్వు కీడు జరిగించలేదు. అతను రొట్టెలు పోయినందుకు బాధపడలేదంటే ఇదంతా నీ తప్పిదమే నీ కర్తవ్యం నీవు సరిగా గుర్తించలేదు. ఆ రైతు లాగనే అతని భార్యాపిల్లలు కూడా జీవించనారంభిస్తే ఆ తప్పంతా నీదే అని ఆగి ఆలోచించి, కాబట్టి నువ్వు వెంటనే ఆ రైతు దగ్గరికి వెళ్ళు. అతనిని ఏవిధముగానైనా మనం కోరిన విధంగా నడిపించు. నీకు మూడు సంవత్సరాల సమయం ఇస్తున్నాను. ఈలోపల అతనితో నీ భాధ్యత నెరవేర్చకపోతే నీ తలను పరిశుద్ధ జలంలో ముంచుతాను అన్నాడు.

పిల్లదెయ్యం గడగడ వణికిపోయాడు. పరిశుద్ధ జలం తనలాంటి వారికి మృత్యుతుల్యము అనుకొని వేగంగా భూమిమీదకు పరుగెత్తుకుంటూ వచ్చి ఆ రైతు విషయం ఆలోచించి ఆలోచించి... చివరికి ఒక ప్రణాళిక తయారు చేసుకున్నాడు. ఇంతకుముందు తను చేసిన పొరపాటు పని ఇక ఎన్నడు చెయ్యకూడదని నిర్ణయించుకున్నాడు. లేచి రైతు ఇంటికి వచ్చాడు. రైతు కూలీ వలె వేషం వేసుకొని ఆ బీదరైతు దగ్గర కూలిపనికి చేరాడు. మరు సంవత్సరం అక్కడి చిత్తడినేలలో ధాన్యము విత్తమని రైతులకు సలహా ఇచ్చాడు. రైతు అతని సలహా తీసుకొని ఆ చిత్తడినేలలో వరి విత్తాడు. ఆ సంవత్సరము వర్షాలు పడలేదు. చుట్టుప్రక్కల ఉన్న పొలాలకు నీరు లేదు. అందువలన వారి వరి పైరు అంతా మాడిపోయింది. కాని పిల్లదెయ్యం వలన ఈ బీదరైతు పొలం బాగా పండింది. రైతు ఇంటివారికి సమృద్ధిగా తినడానికే గాక ఇంకా ధాన్యము మిగిలిపోయింది.

మరు సంవత్సరం కొండమీద వరిపైరును పండించమని పిల్లదెయ్యం రైతుకు సలహా ఇచ్చాడు. అతని సలహా తీసుకొని కొండ ప్రదేశంలో ధాన్యము చల్లి వ్యవసాయము మొదలుపెట్టాడు. ఆ సంవత్సరమంతా వర్షాలు బాగా కురిశాయి. అందువలన మిగిలిన రైతుల పొలాలు అన్నీ నీళ్ళలో మునిగిపోయాయి. కాని ఈ రైతు పొలం కొండమీద ఉన్నందున సమృద్ధిగా పండింది. ఇప్పుడు తన కుటుంబ ఖర్చులకు పోగా ఇంకా చాలా పంట మిగిలిపోయింది. ఆ మిగిలిన ధాన్యాన్ని ఏమి చెయ్యాలో రైతుకు తెలియలేదు.

అప్పుడు ఈ పిల్లదెయ్యం నేను త్రాగడానికి మంచి వస్తువును నీ ధాన్యముతో తయారుచేస్తాను అని ఆ ధాన్యము పిండిని పులియపెట్టి స్పిరిట్ తెచ్చి మంచి మత్తు పానీయం తయారుచేశాడు. ఆ రైతు అది త్రాగి సంతోషించి తన స్నేహితులకు కూడా ఇచ్చాడు. అప్పుడు పిల్లదెయ్యం తన యజమానియైన సాతాను వద్దకు వెళ్ళి తను ఇంతకుముందు చేసిన పొరపాటుకు తీర్పుగా ఇప్పుడు రైతునకు ఏమిచేశానో మీరు ఒకసారి రైతు దగ్గరకు వచ్చి చూడండి అని చెప్పాడు. అప్పుడు సాతాను పిల్లదెయ్యానితో కలసి రైతు ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో రైతు తను ధనవంతుడై తన తోటి రైతులతో కలసి త్రాగుతున్నాడు. అతని భార్య మత్తు పానీయము ఉన్న పళ్ళెంను పట్టుకొని గ్లాసులో వారికి అందిస్తున్నది. ఆమె అలా గ్లాసులో మత్తు పానీయం తీసుకొని వస్తుండగా త్రుల్లి ఓ బల్లమీదకు ఒరిగిపోయింది. ఒక పాత్రలోని పానీయమంతా దొర్లిపోయాయి.

అప్పుడు రైతు తన భార్యను కోప్పడి కుంటిదానా నీ చేతిలో ఉన్నది మూరినీళ్ళను కున్నావా? కుంటి ముఖం దానా అంతమంచి పానీయం నేలమీద ఎలా పడపోశావు? అని బూతులు తిట్టసాగాడు.

అప్పుడు పిల్లదెయ్యం తన మోచేత్తో యజమానికి సైగచేస్తూ – చూశావా! తన ఆహారం పోయినపుడు గొణగలేదు. కాని ఇప్పుడు బూతులు తిడుతున్నాడు అన్నాడు.

ఆ రైతు ఇంకా ఆ పానీయం త్రాగుతూ భార్యను తిడుతూ స్నేహితుల మధ్య తిరుగుతూనే ఉన్నాడు. అదే సమయానికి ఒక బీదరైతు పొలం నుంచి ఇంటికి వెళ్తూ రైతు ఆహ్వానము లేకపోయినా లోనికి వచ్చాడు. అతను అక్కడ కూర్చున్నవారందరికి 'హాయ్' చెపుతూ వారి మధ్యలో కూర్చున్నాడు. తర్వాత వారందరు త్రాగుతూ ఉండడం చూసి ఇప్పుడు నేను చాలా అలిసిపోయాను. కొంచెం సారా త్రాగితే బాగుండును అనుకున్నాడు. అలానే అందరిని చూస్తూ జొల్లు కార్చుకుంటున్నాడు. ఇంటి యజమానియైన రైతు ఆ బీదరైతుకు సారాయి ఇవ్వకపోగా – నా ఇంటికి వచ్చేవారందరికి ఇవ్వటానికి సరిపోయే సారాయి నా దగ్గరలేదు అన్నాడు.

ఈ మాటలు సాతానుకు చాలా సంతోషం కలిగించాయి. కాని ఆ పిల్ల దెయ్యం – అప్పుడే సంతోషించ మాకండి. జరుగవలసినది ఇంకా చాలా ఉన్నది అని అన్నాడు.

ఇప్పుడు అక్కడ కూర్చున్న ధనవంతులైన రైతులు వారిని త్రాగటానికి ఆహ్వానించిన మన రైతు పనికిమాలిన మాటలన్నీ మాట్లాడుకుంటున్నారు. వారి మాటలన్ని వింటున్న సాతాను పిల్లదెయ్యం వైపు సంతోషంగా చూశాడు. ఈ సారాయి వాళ్ళందరిని పనికిమాలిన మాటలు మాట్లాడేటట్లు చేసింది. ఇంకా వాళ్ళంతా మన చెప్పుచేతులలో ఉండేవారే అన్నాడు సాతాను.

ఇంకా కొంచెం ఓపిక పట్టండి. జరగాల్సింది చాలా ఉంది అన్నాడు. వీరింకా ఒకరినొకరు మోసం చేసుకుంటున్నారు అన్నాడు సాతాను. వారిని మరొక గ్లాసు త్రాగనివ్వండి. ఇప్పుడు వారు నక్కల లాగున్నారుకదా! తోకలు ఊపుకుంటూ – ఒకరి వెనకాల ఒకరు తిరుగుతున్నారు. కాని కొంచెం సేపటికి వీళ్ళు ఒకనిమీద ఒకరు క్రూరమైన జంతువుల లాగా మారిపోతారు అన్నాడు పిల్లదెయ్యం.

తలా ఒక గ్లాసు త్రాగిన తర్వాత చిన్నగా వారి మాటలు కఠినంగా కర్కశంగా మారిపోయినవి. ఒకరిని చూసి మరొకరు కోపంతో తిట్టుకోసాగారు. అంతలోనే

**తరువాయి భాగం 24 వ పేజీలో**

## క్విజ్ మార్చి నెల ప్రశ్నలు 93

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**మీకా 1 నుండి 7వ అధ్యాయము వరకు**

**1. వేదనలు వచ్చుటకు కారణములేమి?**

**2. దేవుడు అడిగే, ఉత్తమమైన మూడు విషయములు (పనులు) ఏవి?**

## ఈ నెల పోషకులు :

**జనవరి 22 నుండి ఫిబ్రవరి 20, 2012 వరకు మాకు చేరినవి.**

| | | |
|---|---|---|
| శ్రీ నిమ్మగడ్డ సుధీర్ | హైదరాబాదు | 2500 |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | హైదరాబాదు | 2500 |
| శ్రీమతి కె. విక్టోరియా రుక్మిణి, | మార్కాపురం | 1000 |
| బ్రదర్ షాలేమ్ విక్రాంత్ వర్ధన్ | గుంటూరు | 1000 |
| డా॥ జడ్.సి. దేవదానం | కర్నూలు | 1000 |
| అపోస్తలుడైన ఎబినెజరు | హైదరాబాదు | 1000 |
| శ్రీ చేబ్రోలు సాల్మన్‌రాజు | నరసారావుపేట | 1000 |
| బ్రదర్ సి.ఎల్.హెచ్. బెన్నిసన్ | బెంగుళూరు | 700 |
| బ్రదర్ మద్దిరాల బోయజు | ఒంగోలు | 500 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యం | ఒంగోలు | 200 |
| శ్రీ తెంటు చంద్రశేఖర్ | విజయవాడ | 200 |
| శ్రీ జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| శ్రీమతి శ్రీదేవి | భీమిలి | 200 |

✦ ✦ ✦

| | | |
|---|---|---|
| శ్రీమతి దాసరి పావని పాల్ | చినరావూరు | 3500 |
| శ్రీమతి ఉమా లక్ష్మణ్ | త్రివేండ్రం | 2000 |
| శ్రీమతి భారతి రబ్బీ | భీమిలి | 2000 |
| శ్రీమతి లీల | తెనాలి | 1500 |
| శ్రీమతి సిరివెల్ల శ్యామల | కొత్తపట్నం | 1000 |
| కుమారి గద్దల బేబిస్టార్ | కరవది | 1000 |
| శ్రీమతి జంగా మేరి వివేకరావు, | చీరాల | 1000 |
| శ్రీ సర్వోత్తమరావు | కడప | 1000 |
| బ్రదర్ కట్టుపల్లి యోహాను | తెనాలి | 1000 |
| శ్రీ నిర్మల్ కుమార్ | గుంటూరు | 500 |
| శ్రీ తాడిగిరి విజయబాబు | గుంటూరు | 500 |
| శ్రీ యేసుదాసు | హైదరాబాదు | 500 |
| శ్రీయం.సునిత్‌కుమార్ | హైదరాబాద్ | 500 |
| శ్రీ మనోజ్ | చేబ్రోలు | 500 |
| శ్రీ దాసరి విజయభాస్కర్ | ఒంగోలు | 500 |

## ఫిబ్రవరి నెల ప్రశ్నలకు జవాబులు:

**1. ఓడ అడుగు భాగములో నిద్రించుటకు, ఆ నిర్భయతకు కారణమేమి?**

**జవాబు:** లూకా 22:45లో చెప్పబడినట్లు యోనా యెహోవా సన్నిధి నుండి పారిపోవుచున్నానన్న "దుఃఖము చేత నిద్రపోయి" ఉండవచ్చు. (యోనా 1:3,10)

**2. కేవలం ఒక్క దిన ప్రయాణం చేసిన మేర బోధించి నినెవె పట్టణంలో అంతగొప్ప మార్పు (అష్షూరు రాజు కూడ మారే అంత గొప్ప మార్పు) ఎట్లు తీసుకొనిరాగలిగినాడు?**

**జవాబు:** ఓడలోని నావికులు ఇతర ప్రయాణికులు యెహోవాను విశ్వసించి తుఫాను నిమ్మళించిన అద్భుతమును ప్రచురపరచగా ఆ వార్త నినెవెను కూడా చేరియుండవచ్చు. చేప కడుపులోని జీర్ణరసముల ప్రభావముతో బహు వికారముగా మార్పు చెందిన యోనాను చూచిన నినెవెవాసులు ఆయన చెప్పిన సాక్ష్యమును, హెచ్చరికను వెంటనే నమ్మియుందురు 2:8, ఒకవేళ దేవుడు మనసు త్రిప్పుకొని ఓడను రక్షించినట్లు తమను కూడా రక్షించునని నమ్మియుందురు.

**3. యోనా సముద్రములో వేయుబడిన పిదప తుఫాను నిమ్మళించినదనియు నావికులు యెహోవా నామమున ప్రార్థించినారనియు వ్రాయబడింది. గ్రంధకర్తకు ఎలా తెలిసింది?**

**జవాబు :** యోనా సంగతి, నావికుల సంగతి, నినెవె సంగతి జరిగిన పిమ్మట గ్రంధకర్త ఈ విషయము వ్రాశారు. రెండవ ప్రశ్న జవాబే – ఈ గ్రంధకర్త అన్ని తెలుసుకొని వ్రాసినారని ఋజువు చేయుచున్నది.

**ఫిబ్రవరి నెల జవాబులు ప్రయత్నించినవారు :**

**శ్రీమతి బత్తుల ఆనీమేరి (హైదరాబాదు)**
**శ్రీమతి టి. క్రిస్టియానమ్మ (నందికొట్కూరు)**
**బ్రదర్ బి. జీవరత్నం (హైదరాబాదు)**
**శ్రీమతి కొండేటి సులోచనాదేవి (ఒంగోలు)**
**శ్రీమతి ఎ. సరోజిని (గద్దలగుంట)**
**శ్రీమతి గుత్తికొండ అన్నమ్మ దానియేల్ (నరసరావుపేట)**

| | | |
|---|---|---|
| శ్రీ డి.జి.రాజేశ్వర్‌రావు | విశాఖ | 500 |
| శ్రీమతి సూర్యకాంతం | నెల్లూరు | 500 |
| శ్రీమతి చోరగుడి కనికరమ్మ | కోలవెన్ను | 200 |
| కుమారి పింకి | చీరాల | 200 |

శీలని చూడాలని స్కూలుకు వచ్చేటప్పుడు వెళ్ళేటప్పుడు ఎక్కడైనా చాటుగా ఉండి చూస్తుండేవాడ్ని. ప్రతిరోజు అలా నెలలు గడిచిపోయాయి. శీలని మరిచిపోవడం అంత తేలికకాదు. కాని శీల ఎందుకు ఇలా మారిందో అర్థం కాలేదు. ఆ అమ్మాయి భాషిత శీలకి నా మీద ఏమి చెప్పిందో తెలియదు.

రెండు సంవత్సరాలుగా గాలిలో తేలిపోతూ తిరిగిన హృదయం అయోమంలో అయిదు వారాలుగా అల్లాడి పోయింది. శీల హృదయములో ఉన్నదేమిటో తెలుసుకోవ డానికి చేసిన ప్రయత్నం ఉత్తరం ఆమె చేతిలోని బిందెలో వేస్తే ఇప్పుడు శీల అమ్మ చేతిలో ఉన్నది. ఎలా ఇక్కడికి చేరింది?

ఇంత సరిచెయ్యలేని సందర్భము. మనస్సుతో పాటు ఎదగని హృదయం. ప్రేమించటం, వదలివేయటం. బాధ్యత ఇతరుల మీదకు నెట్టివేసేవారికి అసలు బాధ్యత అంటే ఏమిటో ఎరుగరు. ఇప్పుడు ఈ మలుపులో నిలుచుండి తర్వాత ఎటు తిరగాలి? ఇక్కడే ఇలా కూర్చోవడానికి వీలులేదు. ఎవరో అదృశ్యంగా ఉండి ఆడిస్తున్నట్లు అనిపించింది. తన జీవితంలో ఇంతవరకు నీతి తప్పి ఎన్నడు ప్రవర్తించలేదు. అలా జరుగకుండానే దూరంచేస్తూ ఉండడానికి కారణం తల్లిదండ్రులు దైవచింతనలోనే పెంచారు. తప్పుచేస్తే ప్రార్థన చేస్కోవడానికి వీలు ఉండదు. ప్రార్థన లేకపోతే అసలు జీవితమే లేదు.

ఈ మానసిక కల్లోలానికి ప్రేమ అనే పేరు పెట్టారు. ప్రేమ ఫలించినా, వికటించినా – ఒకే బాధ, వేదన. ముందు ప్రేమించి ఇప్పుడు ఇద్దరి ప్రమేయం లేకుండానే 'భాషిత' వల్ల మొత్తం మూలం నుండి మాసిపోయింది. రోజులు గడిచిపోతున్నాయి. రెండునెలలు గడిచిపోయాయి. రాత్రి నిద్రపట్టక స్టేషన్‌వైపుగా వెళ్ళాను. అనాలోచితంగా తలెత్తి చూస్తే నేను కావాలని శీల, వాళ్ళ చెల్లెలు, వారి తండ్రికి అడ్డంగా నిలుచున్నానని తెలుసుకొని తత్తరపడుతూ ప్రక్కకి వచ్చాను. నేను అనాలోచితంగా అటు వచ్చాను. అప్పుడు వాళ్ళు ట్రైన్ దిగి స్టేషన్‌లో నుండి బయటకు వస్తున్న సంగతి నాకు తెలియదని అంటే నేను కూడా నమ్మలేని సంఘటన.

ఔను! శీలా ఇప్పుడు ఒంగోలులో అయినా నేను ఇంతకుముందులా వాళ్ళ ఇంటికి వెళ్ళటానికి వీలులేకుండా అడ్డం నిలుచున్నది. వాళ్ళ అమ్మ చేతిలోని నా ఉత్తరం, ఆ ఉత్తరాన్ని పట్టుకొని శీలాని హింసిస్తారని తెలుసు. అది కాక కాకతాళీయంగా నేను స్టేషన్‌లో వారికి ఎదురొచ్చా నంటే కారణం శీలా నాకు వారి రాకను తెలియపరచలేదనే నిజాన్ని వారు నమ్ముతారా? ఇప్పుడు రెండు గంటల రాత్రి. ఇక అయిదు గంటలలో శీలా అనేక విషయాలకు సజాయిషి ఇవ్వవలసి వుంది. శారీరకముగా కూడా శీలాని హింసిస్తారు. నేనేమి చెయ్యాలి? ఒక వేళ శీలా నాతో సఖ్యంగా ఉంటే తెగించి ప్రాణం ఇవ్వవచ్చు. నిజానికి ప్రాణం ఇవ్వటానికి – పోతే నీ ప్రాణం ఎవడికి కావాలి? అని శీలా అడిగితే?

ఒంగోలులో ప్రతి ఒక్కరికి శీలాతో నా అనుబంధము తెలుసు. అందరికి తెలిసిన దానికంటే ఎక్కువ తెలిసినవాడు శ్యామ్ లాంగ్లీ. చిన్నతనము నుండి స్నేహితుడే! హృదయాన్ని విప్పగల స్నేహితుడు. ఓ సాయంకాలం స్కూలు గ్రౌండ్సులో కూర్చున్నప్పుడు – ఒరేయ్! ఓ వారంలో సమ్మర్ స్కూల్‌కి వెళ్ళాలి గుర్తుందా? అన్నాడు. ఔను మరచి పోయాను అన్నాను.

రామాయపట్నం అంటే – దేవుడు ఆ సెమినరీ కాంపౌండును పరలోకములో నిర్మించి 111 ఎకరాల విస్తీర్ణము కలిగిన దానిని అక్కడ దించాడు అని అనుకుంటాను. 1953లో నాకు పదమూడు సంవత్సరాల వయస్సులో ఎ.బి.యం. హాస్టల్‌లో ఉండి థర్డు ఫారం చదువుకునే రోజుల్లో నూజివీడు దగ్గర రావిచర్లలో పాదిరిగా పనిచేస్తున్న మా తండ్రిగారి దగ్గరనుండి ఉత్తరం వచ్చింది. మేమంతా కుటుంబ సమేతముగా రామాయపట్నంలో

సెమినరి చదవటానికి వచ్చాము. రెండురోజుల తర్వాత మీకు స్కూలు సెలవులు ఇస్తారు. స్టేషన్‌కి వచ్చి అర్ధరూపాయి టిక్కెట్టు తెట్టు స్టేషన్‌కి కొని 'తెట్టు' స్టేషన్‌లో దిగితే అక్కడ ఎదురుగా గుర్రపు బండ్లు ఉంటాయి. మనిషికి అర్ధ రూపాయి చొప్పున ఇస్తే సెమినరిలో మన ఇంటి వద్దకు తీసుకొని వెళ్తారు అని వ్రాశాడు.

రామాయపట్నం సెమినరి లోనికి ప్రవేశించితే పరలోకంలో ప్రవేశించినట్లే ఉంది. గుడి గంట కొట్టే గోపురం చాలా ఎత్తు. సెలవుల్లో రామాయపట్నంలో ఉంటూ ఒంగోలు హాస్టల్లో ఉండి చదివాము. దొరలను చూస్తే ఏదైనా ఇస్తారనో లేకపోతే మనమే ఏదైనా అడగాలనో అనిపించేది. రామాయపట్నం వచ్చిన మర్నాటి ఉదయం జీవిత ప్రకాశ్ పాఠశాలను చూడబోయాను. నాలుగయిదు సంవత్సరాలనుండి జీవిత ప్రకాశ్ పాఠశాల వారు తెలుగు ప్రపంచానికి పంపించే యోహాను సువార్త ప్రశ్నలు జవాబులు తెలుసు – ఇప్పుడు ప్రత్యక్షంగా చూడబోయాను. బ్లాంచర్డు దొరగారి విశేష కృషి వలన తెలుగు భాషలో ఆయన అనేక ఆధ్యాత్మిక గ్రంధాలు ఇంటింట గ్రంధాలయము ఈ గ్రామము నుండి బయలు వెళ్ళినవి.

ఆఫీసులో ఆ ప్రక్కగదిలో బ్లాంచర్డు దొర ఉంటారు. ఆయన కంటబడకుండా జీవిత ప్రకాశ పాఠశాలకు వెళ్ళాను. అప్పుడు చక్కని యవ్వనస్తుడు జుటెకె విల్లియమ్స్ ఎంతో ప్రేమగా పలుకరించాడు. అందువల్ల పగలంతా ప్రక్కనే ఉండి ఆఫీసులో పనిచెయ్యటం నిజంగా గొప్ప అదృష్టం. గొప్ప అవకాశం. నేను అక్కడ ఆఫీసులో ఉండడం ఆయనకు కూడా మంచిదే అనిపించింది.

అన్నా! బైబిలు ఎంత అవుతుంది? పెద్ద బైబిలు – అన్నాను.

బైబిలు, ఆంధ్రక్రైస్తవ పాటల పుస్తకం కలిసి అయిదు రూపాయలు అవుతాయి. అయినా దొరగారిని అడగక పోయావా? అన్నాడు విల్లియం అన్న.

నేనేమి మాట్లాడలేదు. కాని మరునాడు ఉదయం ఏడుగంటలకే దొరగారి ఇంటికి వెళ్ళాను. జీవిత ప్రకాశ్ పాఠశాల ప్రక్కన ఉన్న బంగళా. దొరగారు బంగళా ముందున్న తోట వద్ద నిలుచుని ఏదో ఆలోచిస్తున్నాడు. నేను నమస్కారము చెప్పి ఫలానా అని చెప్పి ఓ బైబిలు ఇస్తారా? అన్నాను.

ఊరకనే ఇవ్వాలా? డబ్బులు? అన్నాడు.

ఊరకనే ఇస్తారా? అన్నాను.

పనిచేస్తావా? అన్నాడు.

ఏపనిచెప్పినా చేస్తాను అన్నాను దీనంగా. జీవిత ప్రకాశ్ పాఠశాలలో పనిచెయ్యమంటాడేమో. ఇంత సంతోషముగా ఆయనకి తెలియదు నేను అప్పటికే జీవిత పాఠశాలలో రోజంతా సహాయకారిగా ఉన్నాను.

కాని ఆయన నా వైపు చూసి, ఈ తోటలో ఉదయం సాయంకాలం పనిచెయ్యి పది రోజుల తర్వాత బైబిలు ఆంధ్రక్రైస్తవ కీర్తనల పుస్తకం ఇస్తాను. రేపు ఉదయం నుండి పనిలోకి రా అన్నాడు.

సంతోషంగా ఇంటికి వచ్చి (మా ఇల్లు కూడా 100 గజాల దూరములోనే) సిద్ధపడి జీవిత పాఠశాల ఆఫీసులోకి వెళ్ళి విల్లియమ్స్ అన్న ప్రక్కలో నిలబడి నేను నెంబర్లు చెబుతుంటే ఆయన వ్రాసుకుంటున్నాడు. బ్లాంచర్డు దొర ఆఫీసు గది లోనుండి గదిలోకి వచ్చి నన్ను చూచి ఆశ్చర్యపోయాడు.

ఈ అబ్బాయి నీకు తెలుసా? అన్నాడు విల్లియమ్స్ అన్నతో. అయిదురోజుల నుండి వచ్చి ఇక్కడే ఉంటున్నాడు అన్నాడు.

దొరగారు నా వైపు చూచి తోటలో పనిచెయ్యవద్దా ఇంకా అయిదురోజులు ఇక్కడ పనిచేసి నా దగ్గరకురా అన్నాడు.

సార్! మీరు పర్మిషన్ ఇస్తే ఇక్కడ నేను ఈ ఊర్లో ఉన్నంతకాలం పనిచేస్తాను. అందుకు మీరు నాకేమి ఇవ్వొద్దు. పనిచేస్తాను నాకు బైబిలు ఇవ్వండి అన్నాను.

దొరగారు నవ్వి ఆ ప్రక్క ఆయన గదిలోనికి వెళ్ళి బైబిలు, కీర్తన పుస్తకం తెచ్చి నాకిచ్చి – తోటలో పని చెయ్యవద్దు. ఇక్కడ చాలా పని వుంది అన్నాడు.

మధ్యాహ్నం ఆఫీసు మూసిన తర్వాత నేను మా ఇంట్లోకి వెళ్తున్నాను. మా ఇంటి ముందు కుడి ఎడమలుగా

మర్రి చెట్టంత లావు ఉండే రెండు నేరేడు చెట్లు ఉన్నాయి. తెల్లవారి నిద్రలేచేటప్పటికి పది గంపల పండ్లు ఇంటిముందు ఉంటాయి. కాని అవి తినడానికి ఇష్టం ఉండదు. చెట్లు నిండా పండ్లు ఉన్నాయి కదా! మా ఇంటిముందు ఉన్నచెట్లు మావే కదా అనే ధీమా!

ఇంట్లోకి వెళ్తుంటే చెట్టు మీద చాలా ఎత్తులో ఎవరో ఓ అబ్బాయి నిక్కరు చొక్కా వేసుకొని పండ్లు కోస్తున్నాడు. నేనేమి మాట్లాడకుండా ఇంట్లోకి వెళ్ళి అన్నం తిని ఆఫీసుకు వెళ్ళడానికి బయటకు వస్తుంటే చెట్టు మీ అబ్బాయి క్రిందికి దిగుతున్నారు. రెండు పండ్లు అడుగుదా మని ఆగాను. ఆ అబ్బాయి ముఖం కనపడలేదు గాని తల కనిపించినపుడు రెండు జడలు కనిపించాయి. ఆశ్చర్యం వేసింది. అమ్మాయా? చెట్టు ఎక్కిందా? ఇంత పెద్ద చెట్టా – నేనెక్కలేనంత పెద్దది. ఆ చెట్టు ఆ అమ్మాయి.. నా వయస్సే ఉండి ఉండవచ్చు. క్రిందికి దిగినపుడు నిక్కరు చొక్కా జోబిల్లో నేరేడు పండ్లు ఫ్రెష్‌గా మంచివి.. ఆ అమ్మాయి అబ్బాయి కాదని తెలిసి ఆఫీసుకు వెళ్ళిపోయాను.

సాయంకాలం అమ్మాయి వాళ్ళ నాయనతో కలసి చర్చి వద్దకు వచ్చింది. లంగా జాకెట్టు వేసుకొని రెండు జడలు చక్కని పేరు ప్రమీల. విల్లియమ్స్ అన్న చక్కని వాడైతే ప్రమీల ఆయన చెల్లెలు కదా! చక్కనిది. విల్లియమ్స్ అన్న నా హృదయంలో ఇప్పటికీ స్థిరంగా నిలచివున్నాడు.

రెండు సంవత్సరాలు గడిచిపోయాయి. నేను ఒక సంవత్సరం మిషన్ హాస్పిటల్‌లో కాలు నొప్పి వలన నడవలేక హాస్పిటల్‌లో ఉన్నాను. విల్లియమ్స్ అన్న మిషన్ హాస్పిటల్‌లో అడ్మిట్ అయివున్నాడని తెలిసింది. కాని నేను నడువలేను కదా! వారం తర్వాత ఆ అన్న చనిపోయాడని విని రిక్షాలో వెళ్ళాను. గడ్డం పెరిగి ఆ అన్న అందాన్ని మ్రింగివేసింది.

తర్వాత కాలంలో మా తల్లిదండ్రులు రామాయ పట్నంలో చదువును ముగించుకొని ఒంగోలు వచ్చారు. ప్రతి సంవత్సరం ఎండాకాలం సెమినరి స్టూడెంట్సు అందరు సెలవులకు వెళ్ళిపోయినప్పుడు సమ్మర్ స్కూలు నడిపిస్తారు. ఆంధ్రప్రదేశ్ అంతట నుండి నాలాంటి వారు కుటుంబాలు, కుటుంబాలుగా వచ్చి పదిరోజులు ఎవరి చదువు – స్థాయి కొలది బైబిలు క్లాసులు నడిపిస్తారు. ఆ పదిరోజులు పది గంటలు లాగా గడిచిపోతాయి.

జనగా నుండి హెడ్‌మాస్టరు బొప్పూరి దేవదానము గారు వారి కుటుంబము అంతా వచ్చేవారు. ఒంగోలు నుండి పది కుటుంబాలు ఆంధ్ర అంతటి నుండి యూత్ ఆడ – మగ వచ్చేవారు.

నేను రాలేను లేరా ఈసారికి ! అన్నాను. లాంగ్లీతో ఈ సారి నువ్వు తప్పకుండా రావాలి. ఇక్కడ ఉండి శీల ఆలోచనలతో అల్లాడేకంటే అక్కడ రామాయపట్నంలో సంతోషంగా ఉండవచ్చు కదా! అన్నాడు.

పదిరోజుల తర్వాత తిరిగి వస్తాము కదా! అప్పుడు కూడా ఇదే స్థితి కదా! అన్నాను.

పదిరోజుల తర్వాత మాట అప్పుడు ఆలోచించు కోవచ్చులే! రేపటికి సిద్ధపడు అని వాళ్ళ ఇంటికి వెళ్ళి సాయంకాలం వచ్చి నాతోనే ఉన్నాడు. లాంగ్లీ లేకుంటే నేను రామాయపట్నం యూత్ రిట్రీట్‌కి వెళ్ళేవాడినే కాదు.

లాంగ్లీ, నేను, తమ్ముడు జోషి, మరిద్దరు క్లాపేట మా యీడువారు – గిరిధర్, మోషె పాసెంజరు రైలు ఎక్కాము. టిక్కెట్టు తీసుకోవడం కాలేజిలో చేరిన తర్వాత అలవాటయింది. అంతకుముందు టిక్కెట్లులేకుండానే ఎప్పుడు ప్రయాణం చేసేవారము. ఎవరైనా టిక్కెట్టు ఇన్స్‌పెక్టరు వస్తే మా పెద్దనాయన కూతురు మిల్లెక్క భర్త చిలక సామ్యేలు పేరు చెప్పేవాళ్ళము. మా బావని ఇప్పుడు రాజమండ్రి తట్టు మార్చారు.

రామాయపట్నం అనలు ఇంగ్లీషువారి పరిపాలనలో సబ్ కలెక్టరు కార్యాలయము ఉండిన ఊరు – నాటి రోజుల్లో అంటె కరువు కొరకు బకింగ్‌హామ్ కాలువ త్రవ్వే వరకు ప్రయాణము ప్రైవేటువయినా గవర్నమెంటు వయినా సముద్రము మీదనే జరిగేవి. మద్రాసు నుండి సూళ్ళూరుపేట, నెల్లూరు, మైపాడు, రామాయపట్నం, కరేడు, కొత్తపట్నం, చీరాల, బాపట్ల ఇవన్నీ సముద్రయాన చెన్నపట్నం (మద్రాసు) రాజధాని నుండి విశాఖవరకు పరిపాలన తమిళదేశం నుండే సాగింది. ప్రయాణాలు

సముద్రముమీదనే. టింపెనీ దొరగారు అమెరికాలో 1867లో బయలుదేరి మద్రాసు వచ్చి 1868లో మద్రాసు నుండి మచిలీపట్నం సముద్ర ప్రయాణం చేస్తూ చీకటి పడినందున ఆ రాత్రి గడపడానికి చిన్న పడవలో రామాయపట్నం వచ్చారు. అప్పుడు అక్కడ నివశిస్తున్న సబ్ కలెక్టరు గారు మాటల మధ్యలో సబ్ కలెక్టరు ఆఫీసును ఒంగోలుకు మారుస్తున్నారని చెప్పారు. 111 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ కాంపౌండును బేరమాడి బాప్టిస్టు సెమినరి కొరకు ఏర్పాటుచేశారు.

రామాయపట్నంలో ఎలిమెంటరీ స్కూలులో మాకు వసతికై ఓ రూము ఇచ్చారు. చర్చికి చాలా దగ్గరలో ఉన్నది. మరునాడు లాంగ్లీ – ఒరేయ్ ఆ చర్చి గోపురం ఎక్కుదామా? అన్నాడు. నేను ఆ గోపురం చూసి అసాధ్యం అన్నాను.

అసాధ్యం అయితే దాని చివరిలో ట్యూబ్‌లైట్ బిగించినవారికి ఎలా సాధ్యమైంది? అన్నాడు.

నిజమే కదా! లాంగ్లీకి ధైర్యము ఎక్కువ. అన్నిటికి దూకుతాడు. నాకంటే చాలా బలమైనవాడు. గుంటూరు ఎ.సి. కాలేజిలో చదివేటప్పుడు బాప్టిస్టు స్టూడెంట్సు సెంటర్ కన్నవారితోటలో ఉన్నది. ఒంగోలు నుండి 20 మందిమి అక్కడ ఉండి చదువుచున్నాము. గుంటూరులో ఓ పేట రౌడీలు ఒంగోలు వాళ్ళని కొట్టాలని చూస్తున్నారు అని తెలిసి లాంగ్లీ హాస్టల్‌లో ఎత్తైన తలుపులకు ఇనుప ఎక్కుడు బోల్టులు ఒక్కొక్కటి పదహారు అంగుళాలు ఉంటే వాటిని విప్పదీసి ప్యాంటు లోపల నడుముకు కట్టుకొని నాకు ఒకటి కట్టాడు. రౌడీలకు భయపడి ఎవరు వచ్చినా రాకపోయినా ప్రాణం పోయినా మనిద్దరం ఒంగోలు దెబ్బ చూపిస్తాము అన్నాడు.

ఇప్పుడు రామాయపట్నం చర్చి శిఖరము ఎక్కాలంటున్నాడు. కాని ఇది చాలా రహస్యంగా జరగాలి. ఒకసారి శిఖరం చివరికి వెళ్తే తర్వాత ఎవరికి తెలిసినా ఏమి పరవాలేదు. రేపు మధ్యాహ్నం అన్నం తినకుండా ఎక్కాలి అన్నాడు.

అయితే ఆ శిఖరంకు వెళ్ళేదారిలో సెమినరి కాంపౌండు సూపర్‌వైజర్ జుటికె జోసఫ్ గారి ఆధీనంలో

**తరువాయి భాగం 24 వ పేజిలో**

# కొడవటికంటి రచనలు

| | | |
|---|---|---|
| 1. | మడిమెను పట్టుకొనినవాడు | – 40రూ. |
| 2. | జవ్వత్వనేహ | – 30రూ. |
| 3. | ఆసెనతు | – 65రూ. |
| 4. | అపోస్తలుడు | – 60రూ. |
| 5. | బర్నబా | – 30రూ. |
| 6. | తివోతి | – 40రూ. |
| 7. | నా చిత్తానుసారుడు | – 80రూ. |
| 8. | గుంట నుండి మింటికి | – 50రూ. |
| 9. | విశ్వాసంలో ఓ మెట్టు | – 60రూ. |
| 10. | విశ్వాసంలో మరో మెట్టు | – 65రూ. |
| 11. | తోటలో పనివాడు | – 20రూ. |
| 12. | గోత్రకర్త | – 50రూ. |
| 13. | నా కుటుంబము | – 25రూ. |
| 14. | నా దూత | – 50రూ. |
| 15. | నా కుమారి | – 60రూ. |
| 16. | నా స్నేహితుడు | – 50రూ. |
| 17. | అంత్యదినములలోని యదార్థ ప్రవక్త | – 50రూ. |
| 18. | హన్నాకృప సజీవసాక్ష్యాలు –1 | – 65రూ. |
| 19. | హన్నాకృప సజీవసాక్ష్యాలు –2 | – 65రూ. |
| 20. | ప్రయాణంలో ఓ మజిలి | – 65రూ. |
| 21. | నాజరు (సమ్సోను జీవిత చరిత్ర) | – 65రూ. |
| 22. | సువార్తలలోని యేసుకథ | – 75రూ. |
| 23. | యేసుకథ రెండవ భాగం | – 75రూ. |
| 24. | యేసుకథ మూడవ భాగం | – 75రూ. |
| 25. | జీవనమంతయు | – 40రూ. |

+ + +

26. విశ్వాసము – విజయము

**కొడవటికంటి రచనలు మొత్తం ఇప్పటికి ఇరవై ఆరు.**

# మతమార్పిడి వాస్తవమా?

3

గుండాబత్తిని, విశాఖ

**4. క్రైస్తవులు ప్రలోభపెట్టి మతమార్పిడి చేస్తున్నారా?**

"ప్రలోభము" అనేది మనసులో కలిగే ఒక ప్రేరణ లేక ఒక కోరిక. మానవులన్న ప్రతివారికి ఇది ఉంటుంది. జంతువులకు మాత్రమే ఈ మానసిక గుణలక్షణం ఉండదు. జంతువులు చేసే ప్రతి ప్రయత్నం అవసరాలకే తప్ప – అభివృద్ధికి కాదు. మానవుడు అశాజీవి. ప్రలోభము చెందే గుణము మనిషిలో లేకపోతే – మనిషి అభివృద్ధి చెందడు.

ప్రలోభము చెందే గుణమువలన కొందరు 'గుడ్' నుండి 'బెస్ట్' లోనికి వెళ్తారు. కొందరు 'బాడ్' నుండి 'వరస్ట్' లోనికి వెళ్తారు. ప్రలోభము చెందకుండా ఉంటే – అతడి మనసుకు చైతన్యము చెందెడి గుణము లేదన్నమాట.

డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు ఒక ఎలిమెంటరి స్కూలు ఉపాధ్యాయుడు. భారత దేశానికి రాష్ట్రపతిగా ఎదిగారు. వీధిదీపాలక్రింద పాఠాలు చదువుకున్న అబ్దుల్ కలాం గారు ఈనాటి మన రాష్ట్రపతి అయ్యారు. జీవితములో ఒక అభివృద్ధిని సాధించాలనే ప్రలోభము లేకుంటే – మామూలు మానవుడు మహానుభావుడు కాలేడు.

కొందరికి విద్యారంగములో అభివృద్ధి చెందాలనే ప్రలోభము ఉంటుంది. కొందరికి ఆర్థిక రంగములోను, కొందరికి సాంకేతిక రంగములను అభివృద్ధి చెందాలనే ప్రలోభముంటుంది. తాళపత్రములపైన ఇనుప ఘంటముతో తన భావాన్ని వ్రాసుకున్న మానవుడు – కంప్యూటర్‌లో వ్రాసుకునేవరకు ఎదిగాడంటే – సాంకేతిక అభివృద్ధిపట్ల ప్రలోభముగల వారి కృషి ఇదంతా!!

అట్లాగే – కొందరికి ఆధ్యాత్మిక రంగములోనున్న లోతులను చూడాలనే ప్రలోభము ఉంటుంది. వాళ్ళు మతము మారుతుంటారు. వారి ప్రయత్నాలనూ, ప్రయోగాలను మతమార్పిడి వంకన నిరోధించకూడదు.

ఒక పల్లెటూరులో పుట్టినవాడు – మరొక మహానగరానికి మకాం మారుస్తున్నాడు. ఒక రాజకీయ పార్టీలో ఉన్నవారు మరొక పార్టీలోనికి మారిపోతున్నారు. ఈ దేశములో బ్రతుకుచున్న వారు మరొక దేశములో బ్రతకడానికి వెళ్తున్నారు. ఏ ప్రలోభమూ లేకుండానే వీరందరూ ఊరు, పార్టీ, దేశము మారుచున్నారా?

ఏ ప్రలోభమూ లేకుండానే భారతీయుడు ఈ మార్పులన్నీ చేస్తున్నాడా? ఈ మార్పులన్నిటికి కట్టడి చేయకుండా – మతమార్పిడి కోసమే ఇంత కట్టడి దేనికి?

**5. మతమార్పిడి నేరమా?**

మతమార్పిడి నేరముకాదు. మతమనేది ఒక వ్యక్తి యొక్క ఆత్మకు, అంతరంగానికి భగవంతుని యందలి విశ్వాసమునకు సంబంధించిన విషయం.

ఒక డాక్టరు దగ్గర వైద్యము పుచ్చుకుంటున్న రోగికి, అంతకేంటే మంచి డాక్టరు గురించి తెలిస్తే డాక్టరును మారుస్తున్నాడు.

ఒక స్కూలులో చదువుకొనేవాడు. మరొకమంది స్కూలు గురించి తెలిస్తే – స్కూలు మారుస్తున్నాడు. ఒక డిపార్టుమెంటులో ఉద్యోగము చేసేవాడికి – అంతకంటే మంచి ఉద్యోగం వేరేచోట దొరికితే – ఉద్యోగము మారిపోతున్నాడు. మనిషి – తనకు మేలనుకొంటే – స్వగ్రామము, స్వదేశము వదిలేసి వేరేచోటుకు వెళ్ళిపోతు న్నాడు. ఒక మాతృభాషలో జన్మినంచినవాడు – వేరే భాషలను నేర్చుకుంటున్నాడు. ఆ రీతిగా ఒక మతములో ఉన్నవాడు తన ఆధ్యాత్మిక రంగానికి వేరొక మతము మంచిదనుకొని మారిపోవచ్చు. అది అతని ఇష్టము. దానికి తప్పేముంది? మత దూషణ నేరమౌతుంది గాని మతమార్పిడి నేరము కాదు. ఒకడు తన మతము మార్చుకుంటే దేశద్రోహము కాదు! దైవదూషణ కాదు!

మనదేశములో ఎన్నో విద్యాలయాలు, విశ్వవిద్యాలయాలు ఉండగా, విదేశాలకు వెళ్ళి ఎందుకు చదువుకుంటున్నారు? వారిని నిరోధించవచ్చునుగదా? మన దేశములో వేలాది వైద్యశాలలున్నా, వేలాది వైద్య నిపుణులున్నా, విదేశాలలో వైద్యానికి ఎందుకు వెళ్తున్నారు? వారిని వెళ్ళకుండా చెయ్యవచ్చును కదా? మన దేశస్తులు మన దేశానికి సేవ చేయకుండా విదేశాలలో ఉద్యోగాలకు

ఎందుకు వెళ్లాలి? వారిని పోనీయకుండా చూడవచ్చును కదా. మన దేశములోనే ఎన్నో భాషలుండగా, తెల్లవాడి ఇంగ్లీషు ఎందుకు నేర్చుకోవాలి? విద్యకు, వైద్యానికి, ఉద్యోగానికి స్వదేశాన్ని వదిలి, విదేశానికి వెళ్తున్నారు. జీవితములో పలురంగాలలో మానవుడు మార్పును కోరుతున్నాడు. పొందుతున్నాడు. మతరంగములో కూడ – ఎవరైనా మార్పును ఆశిస్తే వారికి మోకాలడ్డవలసిన పనేముంది?

**మతవిశ్వాసము విషయములో – ఎవరిని మనము బలవంతం చేయకూడదు. వివేకానందస్వామి ఏమన్నారో చూడండి.**

"... ప్రతి మానవుని బలత్కారంగా మన స్థితిలోనే నొక్కి పెట్టడం మన సిద్ధాంతము కాదు. మన వ్యాఖ్యానాన్ని అనుసరించే వర్తించమనీ, మన విదానాన్నే అనుసరించి జీవించమని ప్రతి మానవుని బలాత్కరించడం పాతకం" – హిందూ మతము 47వ పేజి.

9–2–05 బుధవారము బీహార్‌లోని ధర్భాంగాలో ఎన్ డి ఎ ర్యాలీలో మాజీ ప్రధాని వాజ్‌పేయ్‌గారు మాటలాడినారు. కులము, మతము వంటి అంశాలను ప్రక్కనపెట్టి, అభివృద్ధి, సాధన పట్ల మనసు పెట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కొత్తశకం ఆరంభం కావడానికి ఎన్ డి ఎ ను గెలిపించాలని కోరారు. పేపరు వార్త చూడండి.

**కులం, మతం వద్దు. కొత్త బిహార్‌కే ఓటు : వాజ్‌పేయి**

దర్భాంగ (బీహార్), ఫిబ్రవరి 9: రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేవారికే ఓటేయాలని మాజీ ప్రధాని, భాజాపా నేత వాజ్‌పేయ్ పిలుపునిచ్చారు. బీహార్లో గత 15 ఏళ్ళుగా లేని అభివృద్ధి ఇకముందు సాధించడానికి ఎన్నికలను ఒక అవకాశంగా భావించాలని చెప్పారు. బుధవారం దర్భాంగంలో ఎన్నికల సభల్లో ఆయన ప్రసంగించారు. కులం, మతం వంటి అంశాలను పక్కనపెట్టి రాష్ట్రంలో కొత్త శకం ఆరంభం కావడానికి ఎన్డీయేను గెలిపించాలని కోరారు. ఆర్జేడి అధికారంలో అభివృద్ధి లేమిని ప్రస్తావిస్తూ దర్భాంగకు రావడానికి తాను చేసిన నాలుగు కిలోమీటర్ల ప్రయాణం ఒక పీడకల అని అభివర్ణించారు.

నేనేమంటానంటే – ఇప్పుడు మన దేశములో చాలాకాలంగా "మతమార్పిడి" అనేది ఒక మండుచున్న సమస్యగా ఉంది. "మతము" – "మతమార్పిడి" అనేవాటిని ప్రక్కనపెట్టి అసలు దేవుడెవరు? అనే విషయమును తెలుసు కొనుటకు ప్రయత్నం ప్రారంభించి, భారతదేశ ఆధ్యాత్మిక రంగములో ఒక క్రొత్తశకాన్ని ఆరంభించుదా మంటున్నాను. మతమౌఢ్యమనే ముసుగు తన మనసు మీద అడ్డంగా, వ్రేలాడుచున్నంత కాలము, మనిషి దేవునితో అనుసంధానము కాలేదు. తనను కలుగుజేసిన సృష్టికర్తను స్వయంగా ఎరుగుటకు నడిపించని భక్తి అది ఏదైనాగా నివ్వండి, అది నిష్ప్రయోజనమే గదా? సృష్టిని చూడలేని కళ్ళు, సృష్టికర్తను చూపలేని ఏ మతమైనా – ఉన్నా, లేకున్నా ఒకటే. "మతానికి – దేవుడికి" మధ్యనున్న సంబంధమును కోడి గ్రుడ్డుతో పోల్చవచ్చు. గ్రుడ్డులోనుంచి పిల్ల బయటకు వచ్చేవరకు దాని పెంకు అవసరం. పిల్ల బయటకు వచ్చాక, గ్రుడ్డు యొక్క పెంకుతో పనిలేదు. మతము మనిషికి దేవుడిని చూపించాలి. దేవుడు దొరికితే, మతం అవసరం లేదు.

**ఒకసారి నారదుడు సనత్కుమారుని దగ్గరకు వెళ్ళారు. వారిద్దరి మధ్య సంభాషణ క్రింద చదవండి :**

"నారదుడు సనత్కుమారునితో – నాకు జ్ఞానోపదేశం చేయుమని ప్రార్థించాడు. నీకు తెలిసినదంతా ముందుగా చెప్పు. తదుపరి నీకు జ్ఞానోపదేశము చేస్తానని సనత్కుమారుడు నారదునికి బదులిచ్చాడు.

అప్పుడు నారదుడేమన్నాడంటే – అయ్యా! నాకు ఋగ్వేదము యజుర్వేదము సామవేదము అధర్వణవేదము, ఐదవ వేదమని చెప్పబడు ఇతిహాస పురాణములు, వ్యాకరణము, శ్రాద్ధకల్పము, నీతిశాస్త్రము, వేద విద్య, శిక్షాకల్పాదులు, భూతవిద్య, ధనుర్వేదము, జ్యోతిష్యం, సర్పవిద్య, నృత్యగీతాది లలితకళలు, మున్నగు విద్యలన్నియు నాకు తెలియును అని చెప్పెను. మరియు మహాత్మా! నాకు మంత్రాలు తెలియునుగాని, దేవుని గూర్చి తెలియదు. దేవుని ఎరిగినవాడే శోకమునుండి విడివడి ముక్తుడగునని పెద్దల వలన వినియున్నాను. నేను శోకము నొందియున్నాను. నన్ను శోక సముద్రము నుండి దరిచేర్చ ప్రార్థన – అని నారదుడు సనత్కుమారునికి అర్థించెను. ఛాందోగ్యోపనిషత్ 7:1:1–3

# నా ఏడ్పును - ఆనంద నవ్య జీవితమును [1]

**రచన - యస్. తాయప్పన్**

**యేసును రక్షకుడిగా అంగీకరించిన నా సహోదరి కుమారుడు** "ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము. అప్పుడు నీవును నీ ఇంటివారును రక్షణ పొందుదురు' అపో.కా. 16:31

నేనునూ, నా కుటుంబస్థులు, నా బంధువులు అందరును మిగుల నీగూఢ భక్తిగల హిందూమతమునకు చెందినవారము. నాతో పుట్టిన నా సహోదరి ప్రథమ కుమారుడు చిన్న ప్రాయమునుండియే క్రైస్తవ విద్యాలయంలో చదివి, చదువుతో వారు చేసిన బోధన వల్ల క్రైస్తవ్యం మీదు ఒక పట్టుదల, వాంఛ కలిగి మొట్టమొదటిగా ఎవ్వరికి తెలియకుండా బాప్తీస్మము పొంది ఒక క్రైస్తవుడిగా మారాడు. అది మొదలుకొని నాకు క్రైస్తవ మతము మీదను యేసుక్రీస్తు మీదను ద్వేషము కలిగెను. వాడి పెండ్లి చేయాలని నా సహోదరి ప్రయత్నించగా వాడు నేను ఒక క్రైస్తవ అమ్మాయినే పెండ్లి చేసుకుంటాను అని పట్టుబట్టాడు. వాడికి మంచి బుద్ధులు చెప్పి వాడి ఆలోచనలు మార్చి ఒక హిందూ అమ్మాయిని పెండ్లి చేసుకోమని చెప్పడానికి నా సహోదరి నా దగ్గరను నా అన్న దగ్గరను వచ్చి మొఱ్ఱపెట్టెను. మా ఇద్దరి మీదను అత్యధిక మర్యాద గలిగిన నా సహోదరి కుమారుడు మేము ఎంతో చెప్పి బ్రతిమాలినను వాడు సమ్మతించలేదు.

"ఒరేయ్ మన హిందూమతం కన్నా ఏ విధంగా క్రైస్తవమతం గొప్పది? అలా ఏటి మన మతములో లేనిది చూచి క్రైస్తవమతము అమ్మాయిని నాకు పెండ్లి చేసి పెట్టండి అని చెప్పుచున్నావు. ఈ లోకమే ఎదిరించినను నేను ముందుండి ఆ క్రైస్తవ అమ్మాయిని నీకు పెండ్లి చేసి పెడుతా. అది ఏదీ లేకుండా నీవు క్రైస్తవుడిగా మారిపోయావు అనే కారణము చేత ఒక క్రైస్తవ అమ్మాయిని మాత్రమే వివాహ మాడెదను అని చెప్పావో జరిగేదే వేరే చూస్తా. మామ గుణం నీకు తెలుసుగదా? జాగ్రత్త" అని మభ్యపెట్టి, భయపెట్టి ఎలాగెలాగో చెప్పి చూశాను. వాడు వినలేదు. చివరికి వాడు ఆశపడినట్లు ఒక పాస్టరు యొక్క చెల్లెలను వివాహమాడాడు.

**యేసుక్రీస్తు ఇంత చీపైనవాడా? క్రైస్తవులమీద నాకుండిన ద్వేషం** ఈ మార్గమును దూషించినందున... అపో.కా. 19:9

కరూరులో నేను పర్సనల్ మేనేజర్గా పనిచేసిన మిల్లుకు చాలా దగ్గరలోనే వాడు కుటుంబంతో సహజీవిస్తూ వచ్చాడు. ఇద్దరు బిడ్డలు వాడికి పుట్టారు. కాని నేను ఒక్కసారి కూడా వాడి ఇంటికెళ్ళి వాడి బిడ్డలను చూసింది కాని ముట్టుకున్నది కాని లేదు. నా మట్టుకైతే ఆ వివాహమును నేను అంగీకరించలేదు. నా అక్క, అక్క భర్త మరియు నా బంధువులందరు వాడి ఇంటికెళ్ళి వస్తారు. నా అక్క కన్నీరు విడిచి బ్రతిమాలి నన్ను పిలువనంపింది. కాని వెళ్ళనేలేదు. నా పట్టుదల వారికి తెలుసు. బస్టాండ్లోను, రైల్వేస్టేషన్లో మరియు పబ్లిక్ ప్లేస్లలో నిలబడి పాపులారా మిమ్ములను రక్షించుటకు యేసు వచ్చియున్నాడు అని బిగ్గరగా అరిచి ఒక బిట్నోటీసు అనేకులకు ఇచ్చుట చూసి "మనలను పాపులు అని చెప్పుటకు వీరెవరు? వీరికి వేరేమి పనులు లేవా? యేసు ఇంత చీపైనవాడా! సోపు, అద్దం, బొట్లు అమ్మే విధంగా ఇలా కేకలేసి అమ్ముచున్నారు" అని క్రైస్తవుల మీదను ఆ మతము మీదను నాకు చెప్పలేనంత ద్వేషం పెరిగెను. నేను ఉద్యోగం చేసిన మిల్లో ఏ క్రైస్తవుడికిని ఉద్యోగం ఇవ్వకూడదని, లేని ఒక చట్టాన్ని సృష్టించి దానిని నెరవేర్చాను.

**కుంకుమబొట్టు పర్సనల్ ఆఫీసర్ - మా కుటుంబ తీవ్ర భక్తి :**

పితరుల ధర్మశాస్త్ర సంబంధమగు నిష్టయందు శిక్షితుడనై యుంటి దేవుని గూర్చి ఆసక్తుడనై యుంటిని. అపో.కా. 22:3

స్వామి వివేకానంద, రామకృష్ణ పరమహంస తిరుమలను, వల్లలారును, రామాయణమును, మహా భారతమును, భగవద్గీతమును మరియు హిందూమత ఆధ్యాత్మిక పుస్తకములను చిరు ప్రాయమునుండియే నేను నిగూఢంగా చదివి, తెలుసుకొని, హిందూమతం ఒక

అర్ధముగల మతమని తెలివినొంది, దానిలో అత్యధికమైన ఆపేక్ష, భక్తి గలవాడిగాను మారిపోయాను. నేను మాత్రం కాదు నా యొక్క కుటుంబము పూర్తిగా తిరుచ్చెందూరు మురుగన్ (సుబ్రమణ్యం) నామముమీదను, మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి మీదను మిగుల భక్తిగల వారిగా ఉంటిమి. ఏడాదికి రెండు మార్లైనా ఉపవాసముండి, ఇరుముడి కట్టుకొని ఆ ఆలయములకు వెళ్ళేవారం. అమావాస్య, పౌర్ణమి, శష్టి లాంటి విశేషదినాలలో ప్రత్యేక పూజలు జరిపి, పేద ప్రజలకు అన్నదానం చేసెదము. మంగళ, శుక్ర మరియు విశేషదినాలలో మా కుటుంబస్తు లందరునూ ఎరుపురంగు బట్టలు ధరించినవారై కనబడెదము. కలసదీపం, వేలివి పూజలలో, కుటుంబ సంరక్షణ పూజలలో నా సతీమణి కలుసుకొని ముఖ్యమైన పనులు చేయును. ఎల్లప్పుడూ నుదుటి మీద విభూదియు, కుంకుమయు చూడగానే తేట తెల్ల ఎరుపుగా కనబడును. కాగా కరూరు ఏరియా నందు నాకు కుంకుమబొట్టు పర్సనల్ ఆఫీసర్ అని పేరు. నా బిడ్డలకు నేను మ్రొక్కిన నా దేవుళ్ళ పేర్లనే పెట్టాను. ప్రదమ కుమారుడికి తిరుచ్చెందూరు మురుగన్ (సుబ్రమణ్యం) స్మారకంగా కార్తికేయన్ అని పేరు పెట్టాను. నా కూతురికి మంత్రముల కెల్లా ప్రథమ మంత్రమైన గాయత్రీ మంత్ర అంశంగా గాయత్రి అని నామకరణం చేశాను. నా చిన్న తనయునికి ఓంశక్తి జ్ఞాపకార్ధంగా శక్తి అనే పేరు పెట్టి నోటినిండా శక్తి, శక్తి అని పిలుచుచూ వచ్చాము. మా భక్తిని, ధానధర్మమును పూజలు పురస్కారాలను చూసె ఇరుగుపొరుగువారు మామీద అత్యధిక ప్రేమ, విలువ, మర్యాద పెట్టుకొనియుండిరి.

మా ప్రథమ కుమారుడు! కార్తిక్ 1999 సం॥లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా సింగపూర్ కంపెనీ ఒకదానిలో సెలెక్ట్ అయ్యాడు. నెలసరి జీతం ఒకటింపావులక్ష. మా కష్టాల కన్నీటికిని ఒక గడువుకాలములను, మా భక్తిని దాన ధర్మమును అంగీకరించి ఆ ఓంశక్తి మాకు ఊహించని ఆశీర్వాదం దయచేసెనని సంతోషంతో ఉప్పొంగి పోయాము. సింగపూర్‌లో ఒక సంవత్సరం పనిచేసిన తర్వాత అమెరికా లోని ఒక కంపెనీకి సెలెక్టయిపోయాడు. జీతం రెండున్నర లక్ష. 24-6-2000 నాడు అట్లాంటాకు విమానమెక్కి వెళ్ళినపుడు మా సంతోషానికి ఎల్లలే లేవు. కన్నీటితో ఓంశక్తికిని అన్ని హిందూ దైవాలకు కృతజ్ఞతలు తెల్పాము.

**పిడుగుగా వచ్చిన వార్త మా కుటుంబంలో శోధన**

ఈ దినము శ్రమను అనుభవించు దినము. యెషయా 37:3.

మా సంతోషం రెండున్నర నెలలు కూడా కొనసాగలేదు. 2000 సెప్టెంబర్ 13వ తేదీ మధ్యరాత్రి అమెరికాలో ఫోర్ట్‌ల్యాండ్ అనే ఊరిలో ఉన్న సెయింట్ విన్‌సెంట్ ఆసుపత్రి నుండి వచ్చిన ఫోన్‌కాల్ మా కలలను, ఆనందమును తునకలుగా చేసెను. (చెదరగొట్టెను). వెంటనే నా కుమారుని తలలో మేజర్ ఆపరేషన్ చేయాలనియు, ఆపరేషన్ చేయలేని పక్షాన వానికి ప్రాణాపాయమనియు, ఆపరేషన్‌కు నా సమ్మతం అవసరమనియు అడిగిరి. ఏమి జరిగినదని అడిగాను. నా కుమారుడు ఇన్‌టెన్సివ్ కేర్ యూనిట్ నందు చాలా సీరియస్‌గా ఉంటున్నాడనియు, వాని మెదదును మిలియరి టి.బి. వ్యాధి సోకియున్నదనియవీ, మెదడు క్రింద భాగమైన వెంట్రిగిల్ బాధింపబడి యున్నదనియు, వెంటనే దానిలో ఒక షంట్ అనగా ట్యూబ్ అమర్చబడవలెననియు చెప్పిరి. అనుకోని రీతిలో పిడుగుగా వచ్చిన ఈ వార్తను మేము తట్టుకోలేకపోయాము.

రెండునెలలకు ముందు గంతులు వేసే యవ్వన ఎద్దుగా సకల నమ్మకముతోను, కలలతోను, లక్ష్యముతోను, వెళ్ళిన మా కుమారునికా ఈ గతి. ఇది మా వల్ల నమ్మశక్యము కానిది. ఒకవేళ ఇది ఒక రాంగ్‌కాల్‌గా ఉండునేమో... పాపం ఎవరు కనిన బిడ్డకు ఈ స్థితి అని పరితపించి మరల మరల అడిగాము. మా కుమారునికే అని స్పష్టంగా చెప్పారు. నా సతీమణి, కుమార్తె అందరును ఎలుగెత్తి ఏడ్చి విలపించారు. ఎందుకు ఈ హింస? మేము ఎవరికి ఏమి కీడు చేసితిమి? ఏ పాపమును ఎరుగమే. మనకెందుకు ఈ గతి? మన కుమారునికి ఎందుకు ఈ వేదన? ఎవరి కనుదృష్టియైన మన ఇంటిమీద పడెనా? ఇతరుల కడుపు మంటయా? అసూయయా? చేతబడియా? వ్యాధియా? కర్మశోధనయా? అయ్యో ఎవరినడుగను? 58 సం॥లుగా నేను ఆత్మార్ధముగా, భక్తి పూర్వకంగా, అండదండగా నమ్మి చేతులెత్తి మ్రొక్కిన ఈ దైవములు ఎందుకు నా కుమారుడిని కాపాడలేదు?

## 14వ పేజి తరువాయిభాగం

కొందరు తన్నుకోవడం మొదలుపెట్టారు. కొంచెం సేపటికి అందరు తన్నుకోవడం ప్రారంభించారు. వారితో మన రైతు కూడా చేయి కలిపాడు. సాతాను ఇదంతా చూసి – చాలా సంతోషం చాలా సంతోషం అనడం ప్రారంభించాడు.

ఇదంతా చాలా బాగుంది అన్నాడు సాతాను. అంతలోనే కాదండి – ఇంకా ముందు చాలా ఉంది అన్నాడు పిల్లదెయ్యం. మరలా తలా ఓ గ్లాసు సారాయి తాగారు. ఇప్పుడు వాళ్ళు పెద్ద పెద్దగా అరుస్తున్నారు. ఇప్పుడు ఆహ్వానితులందరు బయలుదేరారు. కొందరు ఒంటరిగా కొందరు ఇద్దరు ముగ్గురుగా వెళ్తున్నారు. అందరు బయట వీధిలోనికి వచ్చారు. మన రైతు ఏదో పెద్దగా మాట్లాడుతూ బయటికి వచ్చి జారి బోర్లా పడిపోయాడు. అతని ముక్కు వెంబడి రక్తం వస్తుంది. అతని దుస్తులన్ని తడిసిపోయాయి. అలానే కుక్కలాగా అరవటం మొదలుపెట్టాడు.

ఈ సన్నివేశం చూసి సాతానుడు చాలా సంతోషించాడు. పిల్ల దెయ్యాన్ని చూసి – నీవు ముందు చేసిన తప్పిదానికి బదులుగా ఇప్పుడు తయారుచేసిన సారాయి బాగా పనిచేస్తుంది. అయితే ఈ సారాను నువ్వు దేనితో తయారుచేశావో నాకు చెప్పు. సారా తయారు చెయ్యంగానే నువ్వు నక్క నెత్తురు దానిలో కలిపివుంటావు. అందుకనే వీరు ఇలా అరిచారు. తర్వాత తోడేలు నెత్తురు ఆ సారాయిలో కలిపివుండాలి. అందువలన వీరు తోడేళ్ళ వలె ఒకరిమీద ఒకరు అరుచుకున్నారు. తర్వాత పంది నెత్తురు కలిపివుంటావు. అందుకే వీరు పందులలాగా పొర్లుతున్నారు అన్నాడు సాతాను.

అదేమీ కాదు అన్నాడు పిల్లదెయ్యం. ఆ రైతుకు ఎంత ధాన్యం అవసరమో అంతకంటే ఎక్కువ అతనికి నేను సమకూర్చాను. పశుప్రవర్తన ప్రతి మానవునిలోను నిద్రావస్థలో ఉంటుంది. మనిషి తినడానికి త్రాగడానికి మాత్రం వసతి ఉన్నంత కాలము పశుప్రవర్తి నిద్రలో ఉంటుంది. అటువంటి పరిస్థితులలో ఉన్న మన రైతు తన రొట్టెపోయినప్పుడు ఏడవలేదు. కాని తన ఇంటిలో గింజలు బద్రము చేయబడినపుడు అతని పశుప్రవర్తన లేచి నిలబడింది. కనుక తను తినగా మిగిలిపోయిన గింజలతో తన స్వంత ప్రయోజనముతో క్రొత్త క్రొత్త కోర్కెలు తీర్చుకునే ప్రయత్నము చేశాడు. అప్పుడు త్రాగుడు నేను అతనికి చూపించాను. దేవుడు అతనికిచ్చిన మంచి గుణగణాదులను స్వార్థానికి త్రిప్పినపుడు అంతవరకు లోనపడివున్న పశుప్రవృత్తి లేచి నిలుచున్నది. అప్పుడు మొదట నక్కలాగా, తోడేలులాగా చివరిలో పందిలాగా ప్రతిస్పందించాడు. ఇక అతను ఎల్లప్పుడు పశుప్రవృత్తిలోనే ఉంటాడు. అందులోనే జీవిస్తాడు అన్నాడు పిల్లదెయ్యం.

అప్పుడు సాతాను ఆ పిల్లదెయ్యాన్ని బహుగా మెచ్చుకొని కొనియాడాడు. పిల్లదెయ్యం ముందు చేసిన తప్పిదాలను క్షమించాడు. ఆ పిల్లదెయ్యానికి పదవీ ఉన్నతి కల్పించాడు.

## 19 వ పేజి తరువాయిభాగం

తాళాలు ఉంటాయి. ఆ తాళాలు ఎలా తీసుకోగలము. ఆ సాయంకాలం జోసఫ్ గారింటికి వెళ్ళాను. అంకుల్ ఒక పాత పనికిరాని కారు టైరు కావాలి అన్నాను. విల్లియం అన్న చనిపోయి అప్పటికి ఆరేడు సంవత్సరాలయింది.

ఇంట్లోపలనుండి ప్రమీల వస్తుంది. అమ్మాయి ఇప్పుడు వోణీలు వేసుకుంటుంది. నేరేడు కాయల చెట్టు ఎక్కే ఛాన్సేలేదు. ఇప్పుడు టైర్లు అడుగుతుంటే క్రాస్ ఎగ్జామిన్ చేస్తే ప్రొగ్రామ్ ఖాళీ. ప్రమీల దగ్గరకు వచ్చినపుడు అమ్మా గది తాళాలు తీసుకొనిరా! అన్నాడు. ఆ అమ్మాయి తాళాలు తెచ్చి తండ్రికి ఇస్తూ – ఎందుకు నాన్నా! అన్నది. జోసఫ్‌గారు అమ్మాయి వైపు తిరుగుతుండగానే తాళాలు తీసుకొని వెనక్కి తిరిగి అంకుల్! ఇప్పుడు చీకటి పడింది. టైరు కనపడకపోతే రేపు ప్రొద్దున తెచ్చి ఇస్తాను అని చెప్పి జవాబు వినకుండా వచ్చేశాను.

ఎప్పుడు మమ్మల్ని వదలకుండా ఉంటున్న ఒంగోలు స్నేహితులతోను నా తమ్ముడు జోసఫ్‌కి కూడా చెప్పకుండా ఇద్దరం మధ్యాహ్నం పన్నెండున్నరకి అందరు భోజనాలకు వెళ్ళినప్పుడు చర్చిలోగుండా ఎడమప్రక్కన గదిలోనికి వెళ్ళి పైకి వెళ్ళాము.

# బాప్టిస్టు మిషన్ జూబిలి - 5, ఫిబ్రవరి 1886

భారతదేశములో తెలుగువారి మధ్యలో మిషనెరీ సేవ ప్రారంభించి ఇప్పటికి యాభై సంవత్సరములు నిండిన పండుగ నెల్లూరులో జరుపుకోవాలని అనుకున్నారు. దానికి "ఒంటి చుక్క పండుగ" అని పేరు పెట్టారు. అందరిలో ఈ జూబ్లీ సంతోషంగా ఉన్నా, ఇది ఎలా ప్రారంభించాలి? ఎక్కడ, ఎప్పుడు ప్రారంభించాలి? ఇందుకు ఉన్న వనరులు ఏమిటి? ముప్పయి ఒక్కరయిన తెలుగువారి మధ్యనున్న మిషనరీలకు ఆ జూబిలీలో వసతి కల్పించడం ఎలా? చాలా జోరుగా ఊహాగానాలు ప్రారంభమయినాయి.

సరే! నెల్లూరును తల్లి సంఘముగా గుర్తించి అందుకు ఏర్పాటుచేసిన కమిటి ఫిబ్రవరి అయిదున 1886వ సం॥ ప్రారంభించాలని నిశ్చయించుకున్నారు. అందరు ఫిబ్రవరి అయిదున నెల్లూరు రావలసింది. అందరు ఫిబ్రవరి 5 గురించి మాట్లాడినప్పటికి ఇప్పటికి 50 సంవత్సరాలకు ముందు రెవ.యస్.యస్.డేగారు ఇండియా దేశపు గడ్డమీద కాలుమోపిన రోజని ఆలస్యంగా గుర్తించి అంతులేని సంతోషం పొందారు. ఇది కాకతాలీయం కాదు. దేవుని ఏర్పాటు అని తెలుసుకున్నారు. ఆయనే తెలుగువారి బాప్టిస్టు తొలి మిషనెరి. కనుకనే కమిటీ వారికి ఈ సంగతి తెలియకుండానే అ తారీఖు ప్రతిపాదించారు.

మిషనెరీలు అందరు లోన్‌స్టార్ చర్చి వద్ద గుమిగూడడం చూడ కళ్ళు చాలవు.

ప్రతి మీటింగ్ ఆరాధనతో ప్రారంభమయినట్లుగా జూబిలీ కూడా నెల్లూరు మిషనెరీ రెవ.డేనిగారు ప్రారంభించారు. తర్వాత రెవ.యస్.యస్.డేగారి భార్య 1871లో చనిపోయిన 'డే' గారితో ఈ సేవకు ఉన్న సంబంధాలు జ్ఞప్తికి తెచ్చింది. తర్వాత నెల్లూరు కలెక్టరు గారైన జె. గ్రోస్ గారు మాట్లాడారు.

కలెక్టరుగారు మాట్లాడుతూ జువెట్ గారు ఈ సభలో ఉండి చైర్ పర్సన్‌గా వ్యవహరించవలసింది కాని జువెట్ గారి భార్య అస్వస్తత వలన వారు ఈ దేశాన్ని వదిలి అమెరికా వెళ్ళవలసి వచ్చింది. ఈ జూబిలీని జరుప నిశ్చయించినపుడు జువెట్ గారు ఇక్కడే ఉన్నారు. దైవ నిర్ణయము వలన వారు శీఘ్రంగా వెళ్ళవలసి వచ్చింది. ఆయన ఇప్పుడు ఇక్కడ లేకపోయినా ఆయన మనస్సు అంతా ఇక్కడినే ఉన్నది అనటంలో సందేహం లేదు.

ప్రస్తుతం నెల్లూరు మిషనెరీగారైన రెవ.డేనీగారి యొక్క విశ్వాసము తొమ్మిది మంది సభ్యులతో స్థాపించిన సంఘము ఇప్పుడు జూబిలీ జరుపుకొనేటంత పెద్దగా ఎదుగుటకు డేనీగారు విశ్వాస ప్రయాస గొప్పది. వారిని అభినందిస్తున్నాను అన్నారు కలెక్టరు.

1884లో నేను ఒంగోలు వెళ్ళినపుడు అక్కడ మిషనెరీ క్లౌ దొరగారి సేవను చూచి ఆశ్చర్యపోయాను. వందలమంది విద్యార్థుల కొరకు ఆయన నిర్మిస్తున్న హైస్కూలు బిల్డింగు నేను అమెరికా దేశములోని ధాతృత్వము ప్రభువును ప్రేమించిన పద్ధతిని బట్టి దేవునికి వందనాలు చెల్లిస్తున్నాను. ఇటు రామాయపట్నంలోని సెమినరి ఎదుగుదలకై నేను ప్రార్ధిస్తున్నాను అన్నారు. ఒంగోలులో కట్టబడిన స్కూలు బిల్డింగ్ రాష్ట్రానికే కాక దేశానికి బాప్టిస్టు చర్చికి గర్వకారణం అని నమ్ముచున్నాము.

అంతేకాక ఒంగోలులో ఓ గొప్ప ఆధ్యాత్మిక విప్లవం బయలుదేరింది.

విద్యావిహీనత వలన దేశములో పుంజుకొని ఉన్న కుల వ్యవస్థ ఇప్పుడు చిన్నాభిన్నమై యేసు దేవుని వెలుగు దేశమంతటా ప్రజ్వరిల్లుతుందని నమ్ముచున్నాను అని కలెక్టరుగారు ముగించారు.

# యేసు ప్రేమను చూపించు సువార్తికుడు 1

**(సువా॥ యన్. జాన్‌డేవిడ్ అయ్యగారి జీవిత సాక్ష్యము, సందేశములు)**

**సేకరణ : బ్రదర్ కె. రత్నకుమార్, ఆలివ్ మినిస్ట్రీస్, చిలకలూరిపేట**

## అధ్యాయము - 1

### "బీదలకు రథమును రౌతులును నీవే"

**(సువా॥ యన్.జాన్‌డేవిడ్ అయ్యగారి క్లుప్త జీవిత చరిత్ర)**

**- బ్రదర్ కె. రత్నకుమార్**

ప్రభువునందు అత్యంత ప్రియమైన పాఠకులకు యేసుక్రీస్తునామమున శుభములు తెలియజేయుచున్నాను. సువార్తికులు యన్.జాన్‌డేవిడ్‌గారి యొక్క జీవిత చరిత్ర వ్రాయుట దేవుడు ఇచ్చిన మహాభాగ్యముగా ఎంచుచున్నాను. నేటి క్రైస్తవ యువసేవకులు కృంగిపోకుండా ధైర్యము తెచ్చుకోవడానికి తప్పక దేవుని పక్షమున నిలువబడే పెద్దలు తప్పకుండా కావాలి. అటువంటి వారిలో అగ్రగణ్యులుగా జాన్‌డేవిడ్‌గారు ఉన్నందుకు ఎంతో సంతోషము. యోబు 19వ అధ్యాయము 23,24 వచనములలో ఈ విధముగా ఉన్నది. "నామాటలు వ్రాయబడవలెనని నేనెంతో కోరుచున్నాను, అవి గ్రంథములో వ్రాయబడవలెనని నేనెంతో కోరుచున్నాను. అవి ఇనుప పోగరుతో బండమీద చెక్కబడి సీసముతో నింపబడి నిత్యము నిలువవలెనని నేనెంతో కోరుచున్నాను" అని వున్నది. ఈ వాక్యములో యోబు భక్తుడు తాను అనుభవించిన శ్రమలు కష్టములు ఆ సమయములో ఆయన పలికిన మాటలు వ్రాయబడవలెనని ఎంతో కోరినాడు. అది నిత్యము నిలువ వలెనని యోబు కోరికయై యున్నది.

అదే విధముగా "సువార్త పరిచర్యలో ఎదురైన కష్టములు బాధలు, వేదనలు భావితరముల వారికి ధైర్యము కలిగించుట కొరకు ఈ అనుభవములు నిత్యము నిలచి వుంటే ఎంతో బాగుంటుంది, అనే అభిప్రాయముతో ఈ పుస్తకమును సేకరించడానికి పూనుకుని ముద్రించి మీకు అందించినాను. ఇందులో నేను చూచిన విషయములు మరియు సేకరించబడిన విషయములు కూడా ఉన్నాయి. ఇకపోతే ఏలియా ఆరోహణమై వెళ్ళిపోతూ ఉన్నప్పుడు ఎలీషా ఏమి అన్నాడో గమనించండి.

2రాజులు 2వ అధ్యాయము 11,12 వచనములలో "వారు ఇక వెళ్ళుచు మాటలాడుచుండగా ఇదిగో అగ్ని రథమును అగ్ని గుఱ్ఱములును కనబడి వీరిద్దరిని వేరుచేసెను. అప్పుడు ఏలియా సుడిగాలిచేత ఆకాశమునకు ఆరోహణమాయెను. ఎలీషా అదిచూచి - నా తండ్రీ నా తండ్రీ, ఇశ్రాయేలువారికి రథమును రౌతులును నీవే" అని చెప్పుచున్నాడు. అంటే అర్థము ఏమిటి? ఇశ్రాయేలు దేశమును ఏలియా అనే రథముపై ఎక్కించి ఆయనే గుఱ్ఱములవలె నడిపించుచున్నాడు. అని అర్థము వచ్చుచున్నది గదా!

అదేవిధముగా బీదవారిని అనగా కుష్ఠురోగులను, తల్లిదండ్రులను కోల్పోయినవారిని, రైల్వే ప్లాట్‌ఫారంలో తిరిగేవారిని, పోలియో వారిని, అంధులను, వ్యభిచారులను ఇంకా సమాజము ఎవరిని అయితే విడిచిపెట్టినదో వారికి ఒక రథముగా నిలచి వారిని గుఱ్ఱమువలె నడిపించుచున్న గొప్ప నాయకుడు జాన్‌డేవిడ్‌గారు అందుకే ఈ అధ్యాయమునకు "బీదలకు రథమును రౌతులును నీవే" అనే నామకరణ చేయవలసివచ్చినది. నేడు దాదాపు నెలకు లక్షమంది వారు స్థాపించిన సంస్థద్వారా మేలులను పొందు చున్నారంటే ఆ రథములో లక్షమంది యొక్క భారమును తన పైన వేసుకొని లాగుచూ అనేకులను బ్రతికించిన యోసేపువలె, చచ్చినవారికి, బ్రతికినవారికి (రూతు 2:20) ఉపకారము చేసిన బోయజువలె నేటి తరములో ఇదికూడా సువార్తలో ఒక భాగమని చేతలతో నిరూపించిన దైవజనుడైన జాన్‌డేవిడ్ అయ్యగారు నేటి సేవకులకు ఎంతో స్ఫూర్తిగా ఉన్నారు. అందుకే వారి జీవిత సాక్ష్యమును క్లుప్తముగా తెలియజేయుచున్నాను.

జాన్‌డేవిడ్ అయ్యగారు 1926వ సం॥ము అక్టోబరు 17వ తేదీన కృపమ్మ గబ్రియేలు గార్లకు జన్మించినారు. విశాఖపట్నం జిల్లా బలిగట్టం అనే తన స్వంత గ్రామములో జన్మించినారు. వారి యొక్క తండ్రి,

జాన్ దేవిడ్ అయ్యగారు చిన్న వయస్సులో ఉండగానే సరియైన వైద్యము అందనందువలన ప్రభువునందు నిద్రించినారు. వారు దేవునిని గుర్తించి సేవలో పాలుపొందుకొని ప్రభువు నందు నిద్రించినారు. అందుకే బీదలకు సరియైన వైద్యము అందవలెనని ఎన్నో ఉచిత హాస్పిటల్స్ కుష్టువ్యాధిగ్రస్తులకు వైద్యము, టి.బి. వ్యాధిగ్రస్తులకు ఇంకా ఎన్నో రకముల రోగములకు ఉచిత వైద్యమును అందించుచున్నారు గమనించినారా! వారి చిన్నతనములో తన తండ్రిగారు చనిపోయిన ఆ బాధను దేవుడు అనేకమందిని బ్రతికించడానికి అవకాశము కల్పించినాడు. ఆది.47:5లో ఐగుప్తు ప్రజలు యోసేపుతో నీవు మమ్మును బ్రతికించితివి అని ఏవిధముగా చెప్పుచున్నారో నేడు అదే విధముగా ఎంతోమంది జాన్‌దేవిడ్ అయ్యగారితో చెప్పుచుండుట నేను వినుచూ ఉంటాను.

చిన్నతనములో ఆయన అనుభవించవలసిన ఆనందమును అనుభవించలేక పోయినాడు. ఎంతోమంది పిల్లలు తమ తల్లిదండ్రుల ప్రేమను పొందుకొనేవారు అయితే జాన్‌దేవిడ్ అయ్యగారు స్కూలులో చదువుచున్నప్పుడు తండ్రి లేని అనాధవలె చూసేవారు. అందువలన ఆయన ఎంతో బాధపడి విద్యను అభ్యసించడానికి ఇష్టము ఉండేది కాదు. అయితే తల్లి లేదా తండ్రి లేకపోతే ఎంత బాధను అనుభవించవలసి వస్తుందో అనే విషయము చిన్నతనములోనే దేవుడు నేర్పించినాడు. అందుకే ఈ రోజు తల్లిదండ్రులు లేనివారిని, దిక్కులేనివారిని తాను చిన్నతనంలో పడిన బాధ నేటిరోజులలో పడుచున్నవారిని దగ్గరకు చేర్చి వారి హృదయములోవున్న ఆ బాధను తొలగించి ఉన్నత విద్య అభ్యసించి ఇతరులకు ప్రయోజన కరంగా వాక్యములో వున్న ఒనేసీమువలె తయారుచేయు చున్నారు.

ఆ సమయములో యవ్వనస్తురాలుగావున్న తల్లితో కలిసి కాకినాడ వచ్చినారు. కృపమ్మగారు అక్కడ ఉన్న గర్ల్స్ స్కూలులో ఉపాధ్యాయురాలిగా పనిచేసినది. అయితే అప్పటికి ఇంకా చిన్నవయస్సులోనే ఉన్న జాన్‌దేవిడ్ అయ్యగారిని అప్పటి మిషనెరీ వారు తల్లిగారి దగ్గర ఉండకూడదని చెప్పినారు. కారణం అక్కడ కేవలం గర్ల్స్ మాత్రమే ఉండవలెనని ప్రతిపాదించినారు. అందుకే అక్కడి నుండి సామర్లకోటలో జాన్‌దేవిడ్ అయ్యగారి మేనమామగారు హెడ్‌మాస్టరుగా పనిచేయుచున్నందున ఆ స్కూలులో విద్యనభ్యసించడానికి ప్రారంభించినారు. అయితే అక్కడ విద్యను సరిగా అభ్యసించనందువలన కాకినాడ పారిపోయినారు. అక్కడ కూడా విద్యను సరిగా అభ్యసించుట కష్టముగా మారి అల్లరిగా తిరుగుతూ ఉండేవారు. వయస్సులో క్రమముగా పెరుగుచూ యవ్వనప్రాయములోకి ప్రవేశిస్తున్న దినములలో 1942 సం॥ము కాకినాడలో "తెల్లవారు" బాంబులు వేసినారు. అది రెండవ ప్రపంచ యుద్ధ సమయము.

ఆ సమయములో తెల్లవారిపై ప్రతీకారము తీర్చుకోవాలి అనే ఉద్ధేశ్యముతో సైన్యములో చేరవలెనని తలంచినారు. అంతకుముందు అల్లూరి సీతారామరాజును అధికముగా అభిమానించేవారు. ఆయన ఉద్ధేశ్యములను అమలు పరచవలెనని తలంచినారు. మిషనెరీల దగ్గర, తెల్లవారి ఆస్తులపై ఎన్నో హింసలను కొనసాగించినారు. అయితే కాకినాడలో బాంబుల వర్షము కురిపించినప్పుడు ఇంకా ఉద్రేకము పెరిగి సైన్యములో చేరవలెనని సుభాష్ చంద్రబోస్‌ను కలుసుకోవడానికి డిల్లీ, బొంబాయి పట్టణములకు వెళ్ళినారు. అయితే అక్కడ సుభాష్ చంద్రబోస్ అక్కడినుండి బర్మా వెళ్ళినాడు అని తెలుసుకొని జాన్‌దేవిడ్ అయ్యగారు కూడా బర్మా వెళ్ళి సుభాష్ చంద్రబోస్‌గారిని వెదకినాడు. అయితే అక్కడ సుభాష్ చంద్రబోస్‌గారు దొరకనందు వలన తిరిగి భారత దేశమునకు వచ్చినారు. అయితే ఆ సమయములో ఢిల్లీ, బొంబాయి పట్టణములలో ఉద్యోగము చేసినారు. అయినా ఇంకా తెల్లవారిపై మనస్సులో ప్రతీకారము తీర్చుకోవాలి అనే బలమైన ఆశతో జీవిత దినములు ముందుకు సాగిస్తూ ఉన్నారు.

ఇక కాకినాడలో ఉన్న తల్లిగారి పరిస్థితి ఎలా ఉన్నది అంటే అక్కడ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న సమయములో అధికముగా క్రీస్తును గూర్చి పిల్లలకు బోధించేది.

## 9 వ పేజి తరువాయిభాగం

విందుకు ఆహ్వానం లేదనే అహంతో ధైర్యంగా విందు ఆరగిస్తున్నాడు. అప్పుడే రాజు రాణిని మళ్ళీ అడిగాడు తన కోరికను తెలుపమని. రాణి తన మనవి వినిపించింది. తన జనులను సంహరించి, నశింపజేయడానికి జరిగిన నిర్ణయం గూర్చి వివరించి తన జనుల ప్రాణరక్షణ కొరకు రాజును వినయంగా వేడుకుంది. ఈపని చేయడానికి నిర్ణయించిన వాడెవడు? వాడేడి? అని అడిగినపుడు. ఎస్తేరు చాలా ధైర్యంగా మా విరోధి, పగవాడు, దుష్టుడైన ఈ హామానే అని ఆ హామాను ఎదురుగానే రాజుకు చెప్పింది. రాజు మహోద్రేకముతో విందును విడిచి వనములోకి వెళ్ళాడు. గర్విష్టుడైన హామాను కంగారుతో రాణికి విన్నవించు కోవడానికి ఆమె యెదుట నిలుచున్నాడు. రాజు తిరిగి వచ్చేటప్పటికి ఎస్తేరు దగ్గర హామాను పడియుండడం చూచి మరింత కోపంతో బటులను పిలువగానే వారు హామాను ముఖానికి ముసుగు వేశారు. అంతేకాక హామాను మొర్దెకైని ఉరి తీయడానికి తయారుచేసిన ఉరికొయ్యను గూర్చి రాజుకు చెప్పగానే దానిమీదే హామానును ఉరితీయమని ఆజ్ఞ ఇచ్చాడు. వెంటనే అది అమలు జరిగింది కూడ! అప్పుడు రాజు ఆగ్రహం చల్లారింది.

ఎస్తేరు తన జనులను రక్షించుకుంది. తన జాతి అంతంకాకుండా కాపాడుకోగలిగింది. అందుకు తన ప్రాణానికి తెగించి, ధైర్యంగా ముందుకు సాగడమే కాక చాలా తెలివిగా వ్యవహరించింది.

"పాముల వలె వివేకులను, పావురము వలె నిష్కపటులై యుండుడి" (మత్తయి 10:16) లో ప్రభువు చెప్పినట్లు, వివేకంతో సమస్య పరిష్కరించింది.

''జ్ఞానవంతురాలు తన ఇల్లు కట్టును, మూఢురాలు తన చేతులతో తన ఇల్లు ఊడబెరుకును". (సామెతలు 14:1)

"దేవుడు" అనే మాట ఎస్తేరు గ్రంథంలో ఎక్కడా కనబడదు. అయినా తన జనుల యెడల ఆయన చూపించిన అత్యధిక కృప వారిని కాపాడుటకు ఆయన చేసిన ఆశ్చర్యకార్యాలూ ఇందులో కనబడుతున్నాయి. ఎస్తేరు దేవుని సహాయం లేకుండా ఇదంతా చేయలేదు. తాను రాజు ఎదుటకు వెళ్ళక ముందు తాను, తన జనులు చేసిన మూడు దినాల ఉపవాసంలో ప్రార్ధనకు జవాబు లేకుండ పోదు. వారి ఉపవాస ప్రార్ధనా ఫలితంగానే ఎస్తేరు ప్రాణత్యాగానికి తెగించే ధైర్యమూ పట్టుదలా కలిగాయి. హామాను యెదుటనే అతని దోషాన్ని, అతని క్రూరత్వాన్ని రాజుతో చెప్పగల ధైర్యం ఆమెకు కలిగింది. తన జనులపై ఆమెకు గల ప్రేమాభిమానాలు ఆమెను ప్రాణత్యాగానికి కూడా వెరువనీయలేదు.

"నేను నశించిన, నశించెదను" అని గొప్ప తీర్మానం చేసింది.

చాలా చిన్న వయసులో రాణిగా ఒక గొప్ప ఉన్నత స్థితికి వచ్చినా తన పూర్వపు స్థితిని మరిచిపోలేదు. తన జనులను మర్చిపోలేదు. తనను పెంచిన మొర్దెకైకి చివరివరకు లోబడింది.

ఆమె వినయమూ, విధేయతా, భక్తి, విశ్వాసమూ, ధైర్యమూ, పట్టుదలా, విజ్ఞానమూ, వివేకమూ యూదా జాతిని రక్షించడానికి తోడ్పడింది. ఇది దైవ నిర్ణయం. అప్పుడే యూదాజాతి అంతా నశించివుంటే యూదులందరు సంహరింపబడితే క్రీస్తు ఒకవేళ ఈ లోకానికి రాకపోయి ఉండవచ్చేమో! అప్పుడు మానవాళికి రక్షణ కలుగకపోయి ఉండేదేమో! ఎస్తేరు మంచి గుణాలు యూదా జాతికే కాక మానవాలి రక్షణకు కూడ ఉపయోగపడ్డాయి. అందుకే ఎస్తేరు పారశీక రాజైన అహష్వేరోషుకు రాణిగా నిర్ణయింపబడింది.

మనలో ఒకొక్కరిని ఒక్కొక్క పనికి దేవుడు నిర్ణయించి ఆయా స్థలాల్లో స్థిరపరిచాడు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఎన్ని కష్టాలు వచ్చినా! ప్రాణానికి తెగించి అయినా ఆయన చిత్తాన్ని నెరవేర్చగలిగే గుణాలు మనలో ఉన్నాయా? ఆయన చిత్తాన్ని నెరవేర్చాలనే గురితో ముందుకు సాగుటకు మంచి గుణాలను అలవర్చుకొని ఎస్తేరు వలె "నక్షత్రము" గా ప్రకాశించుటకు పరిశుద్ధాత్మ దేవుడు మనందరికి సహాయం చేయును గాక!

పదహారవ శతాబ్దిలో ప్రొటస్టాంట్స్ వచ్చి రోమన్ క్యాథలిక్ వారికి అడ్డుకట్ట వేశారు. ఈ శ్రమలన్ని తీరిన తర్వాత ఆకాశములో సూచనలు కనబడతాయని ప్రభువు చెప్పాడు. చీకటి సూర్యుని కమ్మును. చంద్రుడు తన కాంతిని ఇవ్వడు. ఆ 18వ శతాబ్ద ముగింపులో 18 మే నెల 1780లో చీకటి దినము సంభవించింది. సాయంకాలం పాటలు పాడే పక్షులు కనిపించలేదు. పశువులు వాటి కోష్టాలవైపు వెళ్ళి దాగినవి. ఇండ్లలో దీపాలు ముట్టించారు. అప్పుడు మానవజాతి తీర్పు ప్రారంభమైనదని మేధావులు చెప్పారు. ఆ మరునాడు చంద్రుడు ఎర్రగా అయిపోయాడు.

తరువాత యాభై సంవత్సరాలకు 13 నవంబరు 1833లో ఆకాశంలో నక్షత్రాలు రాలుతున్నట్టుగా కనిపించింది. ఇవన్ని యేసుప్రభువు చెప్పిన ప్రవచనాలను బలపరుస్తున్నాయి.

తర్వాత అబద్ధప్రవక్తల విషయమై బహుజాగ్రత్తగా ఉండమన్నాడు. "ఎవడైనా వచ్చి ఇదిగో క్రీస్తు ఇక్కడే ఉన్నాడు అని, అదిగో అక్కడ ఉన్నాడని ఎప్పుడైనను మీతో చెప్పిన యెడల నమ్మకుడి. ఆ కాలమందు అబద్ధపు ప్రవక్తలు వచ్చి సాధ్యమైన యెడల ఏర్పరచబడినవారిని మోసపుచ్చుటకై సూచనలును మహాత్కార్యములను అగపరచెదరు. మీరు జాగ్రత్తగా ఉండుడి" అన్నాడు.

పోపుల పరిపాలన అంతమయ్యే రోజుల్లో జనరల్ బెర్తియర్ అనేవాడు నాటి 'పోపు'ను ఫ్రాన్సులోనికి చెరబట్టుకొని పోయినప్పుడు క్రీస్తురాకడ గురించి అనేక వదంతులు ప్రపంచమంతా ప్రజలను ఆలోచనలలోకి తీసుకొని వెళ్ళింది.

మరియొకటి – మెశ్మన్ మూమెంటు అనబడేది వేలాదిమంది క్రీస్తును కలుసుకోవడానికి బయలుదేరారు. అక్కడ ఒక మందిరము కట్టి క్రీస్తు రాబోతున్నాడు ఇప్పుడు క్రీస్తు ఇందులోనికి వస్తాడని బోధించారు. వేలాదిమంది అక్కడ క్రీస్తు కొరకు వేచి యుండేవాళ్ళు. 18వ శతాబ్ద చివరినుండి తత్వవేత్తలు, మానవులలో మేధావులు నేటి సంఘటనలు మానవ జాతిని ఎక్కడికి తీసుకొని పోవడం లేదు కాని ఇది అంతము అని చెప్పారు, గ్రంధాలు వ్రాశారు. హెచ్.జి. వెల్సు అనే ఆయన ప్రొఫెసర్ యూరి వ్రాసిన విధము – నేటి భయము మానవుల హృదయాలను భూమి అంత్య దశ అని నమ్మేటట్లు చేసింది.

మానవ మేధస్సు నీతిరహితమై చెడులోకి జారిపోతుంది అని యేసు చెప్పిన ప్రవచనము నెరవేరుతుంది. దీనినే పౌలుగారు తిమోతికి ఉత్తరం వ్రాస్తూ – జనులు హితబోధ సహించక దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధలకును తమ కొరకు పోగు చేసుకొని సత్యమునకు చెవినియ్యక కల్ప కధలవైపునకును తిరుగు కాలము వచ్చును అన్నాడు. సంఘమునకు వెలుపటను లోపటను ఇటువంటి అబద్ధ ప్రవక్తలు ఉండినను ఈ కృపాసువార్త ప్రపంచమంతటకు ప్రకటించ బడుతుంది అని ప్రభువు చెప్పిన మాట నెరవేరుటకు 19వ శతాబ్ద చివరిలో 1793లో విల్లియం కేరి భారతదేశానికి ప్రయాణమయ్యాడు.

క్రైస్తవ ప్రపంచములో మొదటి పద్దెనిమిది శతాబ్దములలో బైబిల్ గ్రంధము 71 భాషలలోకి తర్జుమా చేయబడినది. అయితే 19వ శతాబ్ద ఆఖరుకి 567 భాషలలో మాట్లాడారు. 20వ శతాబ్ద మధ్యకాలానికి 1000 భాషలలో బైబిలును చదివారు.

20వ శతాబ్ద ఆఖరుకు యేసు చెప్పిన సూచనలన్ని నెరవేరాయి. అప్పుడు మనుష్యకుమారుడు మహాప్రభావము తోను మహిమతోను మేఘారూడుడై వచ్చుట చూచెదరు. భూమిమీదనున్న సకల గోత్రములవారు రొమ్ము కొట్టుకొందురు. భయముతో కొండ సందులలోను పర్వత గుహలలోను దాగుకొని, పరుగెత్తి మామీద పడండి అని అరుస్తారు కాని అప్పుడాయన తన దూతలను పంపి భూమ్యాంతము మొదలుకొని ఆకాశాంతము వరకు

నలుదిక్కులనుండి తాను ఏర్పరచుకొనిన వారిని పోగు చేయుదురు.

యేసుప్రభువు తన శిష్యులతో ఒలీవల కొండమీద చాలాసేపు రాబోయే సంగతులను గూర్చి చెప్పిన తర్వాత బేతనియకు వచ్చారు. భోజనాలు ముగించి నిద్రపోయాడు. తెల్లవారింది. ఆయన జీవితములో ఆఖరు బుధవారం. ఆ రోజంతా తన శిష్యులతో నెమ్మదిగా, విశ్రాంతిగా గడిపాడు. యెరూషలేమునుండి జనం రాలేదు.

ఇక మామూలుగానే శిష్యులు ఆయనను ప్రశ్నలు అడుగుతున్నారు. ఆయన జవాబులు చెబుతున్నారు.

"పరలోకరాజ్యము తమ దివిటీలు చేతిలో పట్టుకొని పెండ్లి కుమారుని ఎదుర్కోవడానికి బయలుదేరిన పదిమంది కన్యకలను పోలియున్నది" అని ప్రారంభించాడు. ఆరోజు ఆయన వారికి మూడు ఉపమానాలు చెప్పాడు. ఇంతకుముందు పెండ్లి కుమారుని గురించిన సంతోష కరమైన ఉపమానాలు చెప్పియున్నాడు. ఇప్పుడు ఈ పెండ్లి కుమారుని విందుకు ఆహ్వానించబడిన పదిమంది కన్యకలను గురించినది. "వీరందరు ప్రత్యేకముగా పెండ్లి కుమారునిచే ఏర్పరచబడిన కన్యలు. వీరు పెండ్లి కుమార్తెలు కారు గాని, పెండ్లి విందులో పాల్గొనుటకై ఇష్టపడినవారు కన్యలు. అంటే ఈలోకసంబంధమైన ఎటువంటి విషయాలు ఇష్టపడనివారు.

పెండ్లి కుమారుడు బయలుదేరి పెండ్లి కుమార్తె ఇంటికి వెళ్ళి పెండ్లి కుమార్తెను వెంటబెట్టుకొని తన ఇంటికి బయలుదేరి అక్కడ పెండ్లి విందులో పాల్గొంటాడు. పెండ్లి కుమారుడు ఎప్పుడు వస్తాడో ఆ సమయము తెలియదు కాని పెండ్లి కుమారుడు ఈ పదిమందిని కలుపుకొని వారిని తనతో తీసుకొనివెళ్తాడు.

అందరి చేతులలోను దీపాలు ఉన్నాయి. పెండ్లి విందులో పాల్గొనాలంటే వెలుగుచున్న దీపాలు కలిగి వుండాలి. పెండ్లికుమారుని రాక సమయం తెలియదు గనుక ఆయన వచ్చేంతవరకు దీపాలు వెలుగుచుండే విధముగా వారు సిద్ధపడివుండాలి.

పదిమంది కన్యలు ఒకచోట చేరారు. వారిలో అయిదుగురు దీపాలతో పాటు బుడ్డీలలో మరింత అదనముగా నూనె తీసుకొని వెళ్ళారు. ఆ సంగతి మిగిలిన అయిదుగురు కన్యలు చూశారు. తమతోటి వారు ఇంకా నూనె తెచ్చుకున్నది ఎందుకో కూడ తెలుసు. అయినా వీరు అశ్రద్ధ చేశారు. బాధ్యతలు మరిచారు. ఇప్పుడు వెలిగించిన దీపాలు ఆరిపోకుండా చూసుకోవలసిన బాధ్యత ఎవరికి వారే చూసుకోవాలి. పెండ్లి కుమారుడు ఆలస్యం చేశాడు. కనుక అందరు కునికి నిద్రించారు. అది పూర్తి నిద్రకాదు. పెండ్లి కుమారుని రాకకొరకై ఆశతో ఉన్నారు.

మధ్యరాత్రి 'ఇదిగో పెండ్లి కుమారుడు ఆయనను ఎదుర్కొన రండి' అనిన పిలుపు వినబడినప్పుడు అందరూ సంతోషంగా లేచి నిలబడ్డారు. అయిదుగురు కన్యలు దీపములు గుడ్డిగా వెలుగుతున్నాయి. కొంచెంసేపటికి అవి ఆరిపోతున్నాయి. వారి దగ్గర ఉన్న దీపాలు 'వెల' కలిగినవా? అందమైనవా? అనే ప్రశ్న ఇక్కడేమి లేదు. అవి వెలుగుతున్నాయా? లేదా? అనేది ప్రశ్న.

యేసుప్రభువు మీరు లోకమునకు వెలుగై యున్నారు అన్నాడు. వెలుగు లేకపోతే ఆయనను వెంబడిస్తున్నట్లు పరిగణలోకి తీసుకోరు. అప్పుడు బుద్ధిలేని కన్యలు మీ నూనెలో మాకు కొంచెం ఇవ్వండి అని బుద్ధిగల వారిని బ్రతిమలాడారు. ఇవ్వవచ్చును, కాని వారు తెచ్చుకున్న నూనె మరొకరికి ఇవ్వడానికి కాదు. నూనె ఎవరికి వారే కూర్చుకోవలసిందే! నూనె మీకు సరిపోయేంత నూనె అమ్మే వాళ్ళ దగ్గర కొనుక్కోండి అన్నారు. అయ్యో! ఇంతసేపు పండుకున్నామే, ఇప్పుడు సమయం లేదే! అనుకొంటూనే అయిదుగురు బుద్ధిలేని కన్యలు వారు నూనె కొనుక్కోవడానికి పోవుచుండగా అంటే ఇంకా వారు వెళ్ళలేదు – పెండ్లి కుమారుడు వచ్చాడు. సిద్ధపడి దీపములు వెలుగుచుండిన కన్యలు పెండ్లి కుమారుని కలుసుకొని వెళ్ళిపోయారు. తలుపు వేయబడింది. ఇక ఆ తలుపు తెరువబోదు.

నోవహు దాదాపు వంద సంవత్సరాలు రాబోయే జలప్రళయం గురించి మారుమనస్సు గురించి బోధించినప్పుడు అందరు ఎగతాళి చేసి ఉండవచ్చు. కాని దేవుడు నోవహు కుటుంబమును ఓడలో చేర్చి తలుపు వేసిన తర్వాత అది తీయబడలేదు.

North East West South వార్తలు

# మధ్యప్రదేశ్‌లో సువార్తికులపై దాడులు

**ఖాల్వ, మధ్యప్రదేశ్ :** ఫ్రెండ్స్ మిషనెరీ ప్రేయర్ బ్యాండ్ అనె సువార్త సంస్థకు చెందిన సువార్తికులపై దాడి జరిగింది. ఆ పై వారిపై తప్పుడు అభియోగాలు మోపి అరెస్ట్ చేయించడం జరిగింది.

వివరాలు పరిశీలిస్తే మధ్యప్రదేశ్‌లోని ఖాల్వా ప్రాంతంలోని గులాయ్ అనే గ్రామ పరిసరాలలో సువార్త కొరకు మిషనెరి సభ్యుడు ఐజక్ అనే వ్యక్తి, బ్రదర్ రాజు అనే వ్యక్తి ఫిబ్రవరి 16వ తేదీన వెళ్ళడం జరిగింది. ఆ సమయంలో ఆరెస్సెస్, భజరంగ్‌దళ్ మరియు హిందూ జగరణ్ మంచ్ కార్యకర్తలు వీరిపై దాడిచేసి గాయపరిచారు. ఆ రాత్రి వారిని ఖాల్వా గ్రామానికి తీసుకొనివచ్చారు. అక్కడ వారికోసం ఉన్న మరికొందరు ఆరెస్సెస్ ఛాందసులు మరల వారిపై దాడిచేశారు. ఆ తరువాత వారిని ఖాల్వా పోలీస్ స్టేషన్‌కు తీసుకొనివచ్చి వారిపై బలవంతపు మత మార్పిడులు అనే కేసు నమోదు చేయించారు. పోలీసులు వారిపై సెక్షన్ 295 క్రింద అరెస్ట్ చేసి హర్‌సద్ జైలుకు తరలించారు.

# కర్ణాటకలో క్రైస్తవులపై దాడి

**ఫిబ్రవరి 8, కర్ణాటక :** ప్రదీప్ (30) అనే సువార్తికుడు, చౌడమ్మ (60) అనే అతని తల్లిపై 20 మంది మతఛాందస వాదులైన కొందరు దుండగులు దాడిచేశారు. ఆపై వారిపై బలవంతపు మతమార్పిడి కేసు బకాయించి జైలులో వేయించారు.

వివరాలు పరిశీలిస్తే మాండ్య జిల్లాలోని బెలహల్లి అనే గ్రామంలో నివశించే జ్యోతి, లక్ష్మి అనే వారు తమ ఇంటిలో ప్రార్థనలు చేయమని ప్రదీప్ గారిని వారి తల్లిని అడుగగా వారు వీరి ఇంటిని దర్శించారు.

వారు ఆహ్వానింపబడిన ఇంటిలో ప్రార్థనలు చేస్తుండగా ఆరెస్సెస్ అనె మత ఛాందసవాద సంస్థ సభ్యులు సుమారు ఇరవై మంది ఆ ఇంటిపై దాడి చేసి ప్రదీప్ మరియు వారి తల్లిపై దాడిచేసి గాయపరిచారు.

వారిపై దాడిచేసిన మతఛాందస తీవ్రవాదులు వీరిని బస్సులో పాండవపుర పోలీస్ స్టేషన్‌కు తీసుకొని వెళ్ళి వీరు బలవంతపు మత మార్పిడులు చేస్తున్నారని అబద్ధపు నిందలు మోపి తప్పుడు కేసు బకాయించారు. వీరికి చికిత్స చేయించిన పోలీసులు వీరిపై క్రిమినల్ కేసు బకాయించి మాండ్య సబ్ జైలుకు తరలించారు. వీరిపై మోపబడిన కేసుపై విచారణ జరుగవలసి ఉంది.